www.epaper.asthramdaily.com

RNI : TGTEL/25/A1872

సామాన్యుడి అస్త్రం

తెలుగు దిన పత్రిక

సంగారెడ్డి- హైదరాబాద్ | సోమవారం, అక్టోబర్12,2026 | ఎడిటర్: పి. జయరాం | సంపుటి: 1 | సంచిక:218 | పేజీలు: 8 | వెల: రూ.5/-

ఇండి కూటమి ర్యాలీతో ఢిల్లీలో ఆంక్షలు

విపక్షాల 'ఇండి' కూటమి తలపెట్టిన నిరసన ర్యాలీ నేపథ్యంలో సోమవారం దేశ రాజధాని ఢిల్లీలో మెట్రో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. భద్రతా కారణాల దృష్ట్యా ఆరు కీలక మెట్రో స్టేషన్లను తాత్కాలికంగా మూసివేస్తున్నట్లు ఢిల్లీ మెట్రో రైల్ కార్పొరేషన్ (డీఎంఆర్సీ) ప్రకటించింది. ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఈ స్టేషన్లలో సేవలు అందుబాటులో ఉండవని స్పష్టం చేసింది.మూసివేసిన స్టేషన్లలో రాజీవ్ చౌక్, పటేల్ చౌక్, జన్‌పథ్, మండి హౌస్, సెంట్రల్ సెక్రటేరియట్, బరాఖంబా రోడ్ ఉన్నాయి. ప్రయాణికులు ఈ మార్పులను గమనించి, తమ ప్రయాణాలను ఇతర ప్రత్యామ్నాయ మార్గాల్లో సిద్ధం చేసుకోవాలని డీఎంఆర్సీ సూచించింది.లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ నేతృత్వంలో "చలో ఢిల్లీ – ప్రజాస్వామ్యం కోసం మార్చ్" పేరిట 'ఇండి' కూటమి నేతలు సుప్రీంకోర్టు వరకు భారీ ర్యాలీ చేపట్టారు.

2027లో గోవాలోనూ ప్రభుత్వం

ఖాయం

- గోవాలో రేవంత్ రెడ్డి పర్యటన
- సీఎం ప్రమోద్ సావంత్ లక్ష్యంగా ఆరోపణలు
- ఆయన ప్రమోద్ సావంత్ కాదు, ప్రాపర్టీ సావంత్ అని విమర్శ
- భూములను కార్పొరేట్లకు కట్టబెడుతున్నారని మండిపాటు
- గోవాను కాపాడుకోవడానికి కాంగ్రెస్ అధికారంలోకి రావాలని పిలుపు

హైదరాబాద్‌లో పట్టుబడిన డ్రగ్స్‌కు మూలం గోవానేనని ఆరోపణ

హైదరాబాద్, అక్టోబర్11(సామాన్యుడి అస్త్రం)




తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, గోవా లోని బీజేపీ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచు కుపడ్డారు. గోవాను డ్రగ్స్‌కు అడ్డాగా మార్చా రని, ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్ కాదు, భూములు కబ్జా చేస్తున్న 'ప్రాపర్టీ సావంత్' అని ఆయన పదునైన విమర్శలు చేశారు. గో వాలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన 'గో య్ రాఖోన్స్' (సేవ్ గోవా) యాత్రలో పాల్గొన్న ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.బీజేపీ పాలనలో గోవా యువత నిరుద్యోగంతో నిరాశకు లోన వుతున్నారని, ప్రమాదకరమైన మాదకద్రవ్యా లకు బానిసలుగా మారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని రేవంత్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. "హైదరాబాద్‌లో పట్టుబడుతు న్న డ్రగ్స్‌కు మూలాలు గోవాలోనే ఉన్నాయి. అ క్కడి నుంచే దేశంలోని ప్రధాన నగరాలకు మాదకద్రవ్యాలు అక్రమంగా రవాణా అవుతు న్నాయి" అని ఆయన సంచలన ఆరోపణలు చే శారు. దిశా డైలీ కథనం ప్రకారం, తెలంగాణ లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రత్యేక టాస్క్‌ఫోర్స్‌లతో డ్రగ్స్ నెట్‌వర్క్‌లను కూల్చివేశామని, కానీ గోవా మాత్రం డ్రగ్స్‌కు ప్రధాన కేంద్రంగా మారిందని ఆయన తెలి పారు.గోవా సీఎం ప్రమోద్ సావంత్‌పై విమ ర్శలు కొనసాగిస్తూ, ఆయన భూములను కా ర్పొరేట్లకు కట్టబెడుతున్నారని ఆరోపించారు. గోవా అస్తిత్వాన్ని కాపాడాల్సిన బాధ్యత అంద రిపైనా ఉందని, బీజేపీ ప్రభుత్వం స్థానిక ప్ర జల పట్ల తీవ్ర వివక్ష చూపుతోందని మం డిపడ్డారు.రెండుసార్లు బీజేపీని నమ్మి గోవా ప్ర జలు మోసపోయారని రేవంత్ అన్నారు. రాష్ట్ర భవిష్యత్తును, యువతను కాపాడుకోవాలంటే బీజేపీ అస్తవ్యస్త పాలనకు చరమగీతం పాడాలని, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని ఆయన పిలుపునిచ్చారు.

ట్రిపుల్ ఇంజిన్ సర్కార్‌పై

చంద్రబాబు ధీమా

స్థానిక ఎన్నికల్లో బీసీలకు 40 శాతం సీట్లు..

- బీసీ రిజర్వేషన్లను తగ్గించి వైసీపీ అన్యాయం చేసిందని విమర్శ
- విజయవాడ శరన్నవరాత్రి ఉత్సవాలను విజయవంతం చేయాలని అధికారులకు ఆదేశం
- పేదలకు శాశ్వత ఇంటి పట్టాల పంపిణీ ఒక ఉద్యమంలా కొనసాగుతోందని వెల్లడి
- స్థానిక ఎన్నికల విజయంతో ట్రిపుల్ ఇంజిన్ సర్కార్ ఏర్పాటు చేస్తామని ధీమా



అమరావతి,అక్టోబర్11(సామాన్యుడి అస్త్రం)

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో వె నుకబడిన వర్గాలకు (బీసీలకు) తెలు గుదేశం పార్టీ తరఫున 40 శాతం వ రకు సీట్లు కేటాయించనున్నట్లు పార్టీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక ప్రకటన చేశారు. ఈ ఎన్నికల ఫలితాల ఆధారంగానే పార్టీ నా యకుల పనితీరును అంచనా వేస్తా మని స్పష్టం చేశారు. టీడీపీ సీని యర్ నాయకులతో నిర్వహించిన వర్చువల్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర జనాభాలో దాదా పు సగం ఉన్న బీసీల సంక్షేమం పట్ల తమ ప్రభుత్వానికి పూర్తి చిత్తశుద్ధి ఉ ందని అన్నారు.గత వైసీపీ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లను 34 శాతం నుంచి 24 శాతానికి తగ్గించి తీవ్ర అన్యా యం చేసిందని చంద్రబాబు ఆరోపి ంచారు. రిజర్వేషన్లు అందకుండా అ డ్డుకోవడానికి, ఎన్నికలను వాయిదా వేయడానికి వైసీపీ కోర్టు మె ట్లెక్కిందని విమర్శించారు.

ఇంటర్నెట్‌పై

ఆంక్షలు వద్దు

ఢిల్లీలో బారికేడ్లు తొలగించండి, మెట్రో నడపండి



- నిరసనల వేళ ఆంక్షలపై దాఖలైన పిటిషన్లపై ప్రత్యేక విచారణ
- ఇంటర్నెట్, మెట్రో సేవలు పునరుద్ధరించామని కోర్టుకు తెలిపిన కేంద్రం

న్యూఢిల్లీ,(సామాన్యుడి అస్త్రం)

దేశ రాజధాని ఢిల్లీలో నిరసన ల నేపథ్యంలో విధించిన కఠిన ఆంక్షలపై సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. శాం తిభద్రతలు లేదా ట్రాఫిక్ సమ స్యలు ఉంటే తప్ప, మిగతా అ న్ని చోట్లా ఏర్పాటు చేసిన బారి కేడ్లను సమీక్షించి తొలగించాల ని అధికారులను ఆదేశించిం ది. మెట్రో, రైల్వే సేవలను యథాతథంగా కొనసాగించాల ని, ప్రజా ప్రయోజనాల దృష్ట్యా అత్యవసరమైతే తప్ప వాటిని ని లిపివేయరాదని నేడు జరిగిన ప్రత్యేక విచారణలో స్పష్టం చేసింది.ప్రధాన ఎన్నికల కమి షనర్‌కు సంబంధించిన డిమా ండ్లతో నిన్న ఢిల్లీలో జరిగిన నిరసనల సందర్భంగా అధికా రులు భారీ ఆంక్షలు విధించా రు. పలు మెట్రో స్టేషన్లను మూసివేయడం, నిరసనకారు లను అక్రమంగా అదుపులోకి తీసుకున్నారన్న ఆరోపణలపై సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖ లయ్యాయి.

గజ్వేల్ తహసీల్దార్ పై సస్పెన్షన్ వేటు

- "పురుగుల మందు తాగలేదా?" అంటూ అధికారి చేసిన వ్యాఖ్యల వీడియో వైరల్
- ప్రజ్ఞగ్రహం వెల్లువెత్తడంతో విచారణకు ఆదేశించిన కలెక్టర్



హైదరాబాద్, అక్టోబర్11,(సామాన్యుడి అస్త్రం)

సిద్దిపేట జిల్లాలో ఓ రైతు పట్ల అమానవీయంగా, అను చితంగా వ్యాఖ్యలు చేసినట్టు ఆరోపణలు ఎదుర్కొం టున్న అధికారిపై తెలంగాణ ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంది. భూ వివాదం విషయమై తనను కలిసేం దుకు వచ్చిన రైతును కించపరిచేలా మాట్లాడాడంటూ గజ్వేల్ తహసీల్దార్ చిట్టంపల్లి స్వామిని సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

స్పీడ్ పెంచాలంటూ హైకోర్టులో ఈడీ వాదనలు

- జగన్ అక్రమాస్తుల కేసుల విచారణ వేగవంతం చేయాలన్న ఈడీ
- రోజువారీ విచారణ జరిపి కేసులను త్వరగా తేల్చాలని హైకోర్టుకు వినతి



హైదరాబాద్, అక్టోబర్11,(సామాన్యుడి అస్త్రం)

మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై నమో దైన అక్రమాస్తుల కేసుల విచారణను వేగవంతం చేయా లని కోరుతూ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) తెలం గాణ హైకోర్టును ఆశ్రయించింది. ఈ కేసులకు సంబం ధించి సీబీఐ కోర్టులో రోజువారీ విచారణ జరిపేలా ఆదే శాలు జారీ చేయాలని, జగన్‌తో పాటు ఇతర నింది తులు విచారణకు తప్పనిసరిగా హాజరయ్యేలా చూడా లని తన పిటిషన్‌లో అభ్యర్థించింది.

బాలాత్రిపుర సుందరిగా

కనకదుర్గమ్మ



- ఇంద్రకీలాద్రిపై ఘనంగా ప్రారంభమైన దసరా శరన్నవరాత్రులు
- తొలిరోజు బాలాత్రిపుర సుందరి దేవిగా దర్శనమిచ్చిన కనకదుర్గమ్మ

అమరావతి,అక్టోబర్11,(సామాన్యుడి అస్త్రం)

విజయవాడ ఇంద్రకీలాద్రిపై దేవీ శరన్నవరాత్రి మ హోత్సవాలు ఆదివారం వైభవంగా ప్రారం భమయ్యాయి. నేటి నుంచి అక్టోబర్ 20వ తేదీ వర కు పది రోజుల పాటు కనకదుర్గమ్మ పది రకాల వి శేష అలంకారాల్లో భక్తులకు దర్శనమివ్వనున్నారు. ఉత్సవాల్లో భాగంగా తొలిరోజైన నేడు అమ్మవారు శ్రీ బాలాత్రిపుర సుందరి దేవిగా భక్తులను అనుగ్ర హిస్తున్నారు.అమ్మవారి దర్శనం కోసం తెల్లవారుజా ము నుంచే భక్తులు భారీ సంఖ్యలో ఇంద్రకీలాద్రికి తరలివచ్చారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆలయ అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేశారు.



ఢిల్లీ-చెన్నై ఇండిగో విమానంలో

కలకలం

న్యూఢిల్లీ,అక్టోబర్11,(సామాన్యుడి అస్త్రం)

ఇండిగో విమానంలో ఓ ప్రయాణికుడి పవర్ బ్యాంక్ కారణంగా మంటలు చెలరేగడంతో తీవ్ర కలకలం రేగింది. విమానం గాల్లో ఉండగా ఈ ఘటన జరగడంతో ప్రయాణికులు భయాందోళనకు గురయ్యారు. వెంటనే అప్రమత్తమైన విమాన సిబ్బంది మంటలను ఆర్పివేయడంతో పెను ప్రమాదం తప్పింది. ఈ ఘటన కారణంగా విమానాన్ని హైదరాబాద్‌లోని శంషాబాద్ విమానాశ్రయానికి అత్యవసరంగా మళ్లించారు.



రైల్వేలో 3,548 ఉద్యోగాలకు

నోటిఫికేషన్

న్యూఢిల్లీ,(సామాన్యుడి అస్త్రం)

భారతీయ రైల్వే నిరుద్యోగులకు శు భవార్త చెప్పింది. నాన్-టెక్నికల్ పాపులర్ కేటగిరీస్ కింద 3,548 ఉద్యోగాల భర్తీకి రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు ఆదివారం అధికారిక ప్రకటన విడుదల చేసింది. రైల్వే కార్యకలాపాలు, పరిపాలనలోని వివిధ విభాగాల్లో పనిచేసేందుకు గ్రాడ్యుయేట్లకు ఇది ఒక గొప్ప అవకాశమని ప్రకటనలో పేర్కొంది.ఈ రిక్రూట్‌మెంట్ ద్వారా మొత్తం నాలుగు కేటగిరీలలో పోస్టులను భర్తీ చేయనున్నారు.

భాగ్యనగరంలో డ్రైవర్‌లెస్ ట్యాక్సీలు..

- హైదరాబాద్‌లో 40.82 కి.మీ. మేర పాడ్ ట్యాక్సీ నెట్‌వర్క్ ప్రతిపాదన
- ఐటీ కారిడార్, సచివాలయం పరిసరాల్లో ఏర్పాటుకు ప్రణాళిక

హైదరాబాద్,(సామాన్యుడి అస్త్రం)

హైదరాబాద్‌లో ట్రాఫిక్ సమస్యకు చెక్ పెట్టేందుకు, లాస్ట్ మైల్ కనెక్టివిటీని మెరుగుపరిచేందుకు ప్రభుత్వం కొత్త ర వాణా వ్యవస్థపై దృష్టి సారించింది. మెట్రో స్టేషన్‌లో దిగ గానే నేరుగా గమ్యస్థానానికి చేర్చే పాడ్ ట్యాక్సీ (పర్సనల్ ర్యాపిడ్ ట్రాన్సిట్ సిస్టమ్ – పీఆర్‌టీఎస్) ఏర్పాటుకు రం గం సిద్ధమవుతోంది.



70 మ్యూల్ అకౌంట్లతో సైబర్ మోసాలు


- సైబర్ నేరగాళ్లకు మ్యూల్ అకౌంట్లు సరఫరా చేస్తున్న ఇద్దరి అరెస్ట్
- ఈ ఖాతాల ద్వారా రూ.70 కోట్ల వరకు లావాదేవీలు జరిపినట్లు గుర్తింపు

హైదరాబాద్,(సామాన్యుడి అస్త్రం)

సైబర్ నేరగాళ్లకు బ్యాంకు ఖాతాలు (మ్యూల్ అకౌం ట్లు) సరఫరా చేస్తూ భారీ మోసాలకు సహకరిస్తున్న ఇద్దరు వ్యక్తులను హైదరాబాద్ సైబర్‌క్రైమ్ పోలీసు లు అరెస్ట్ చేశారు. వీరు అందించిన సుమారు 70 మ్యూల్ అకౌంట్ల ద్వారా దేశవ్యాప్తంగా 450 సైబర్ క్రైమ్ కేసులు నమోదయ్యాయని, వీటిలో రూ. 60 నుంచి 70 కోట్ల వరకు లావాదేవీలు జరిగాయని పోలీసులు ఆదివారం వెల్లడించారు.




గజ్వేల్ తహసీల్దార్ పై సస్పెన్షన్ వేటు



మొదటి పేజి తరువాయి

ఈ ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.వివరాల్లోకి వెళితే.. గజ్వేల్ మండలం మక్త మాసన్‌పల్లి గ్రామానికి చెందిన రైతు యేసు, రీజనల్ రింగ్ రోడ్ (ఆర్ఆర్ఆర్) భూ సేకరణ పరిహారం విషయంలో తన బంధువులతో ఉన్న వివాదంపై మాట్లాడేందుకు తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లారు. గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్‌తో కలిసి ఆయన తహసీల్దార్ స్వామిని కలిశారు. రైతు తన సమస్యను వివరిస్తుండగా, అధికారి స్పందించిన తీరు తీవ్ర వివాదాస్పదమైంది. “ఇంకా బతికే ఉన్నావా? పురుగుల మందు తాగలేదా?” అంటూ తహసీల్దార్ రైతును ప్రశ్నించారు. ఉద్దేశపూర్వకంగానే అలా అన్నారా అని ప్రశ్నించగా.. “అవును, ఉద్దేశపూర్వకంగానే అన్నాను” అని అధికారి బదులివ్వడం వీడియోలో స్పష్టంగా రికార్డయింది.ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో తహసీల్దార్ తీరుపై తీవ్ర ప్రజా వ్యతిరేకత వ్యక్తమైంది. రైతుల నుంచి పెద్ద ఎత్తున విమర్శలు రావడంతో సిద్దిపేట జిల్లా కలెక్టర్ కె. హైమావతి ఈ ఘటనపై విచారణకు ఆదేశించారు. రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్‌డీఓ) ప్రాథమిక విచారణ జరిపి, తహసీల్దార్ ప్రవర్తన సరికాదని నివేదిక సమర్పించారు. ఈ నివేదిక ఆధారంగా కలెక్టర్.. తహసీల్దార్ స్వామిని సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ముందస్తు అనుమతి లేకుండా హెడ్ క్వార్టర్స్ విడిచి వెళ్లరాదని ఆ ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు.ఇదిలా ఉంటే.. ఈ ఘటన సుమారు 5-6 నెలల క్రితం జరిగిందని, ఆ తర్వాత తన భూ వివాదం పరిష్కారమై పరిహారం డబ్బులు కూడా బ్యాంకు ఖాతాలో జమ అయ్యాయని రైతు యేసు స్వయంగా వెల్లడించిన మరో వీడియో తాజాగా వెలుగులోకి వచ్చింది. ఘటన పాతదే అయినప్పటికీ, అధికారి ప్రవర్తన సరైంది కాదన్న విమర్శల నేపథ్యంలో ప్రభుత్వం చర్యలు తీసుకుంది.“బతికే ఉన్నావా నువ్వు? పురుగుల మందు తాగలేదా?” అని తహసీల్దార్ ప్రశ్నించడం, “నా పరిస్థితి చూసి నవ్వొస్తోందా” అని రైతు అడిగితే “అవును వస్తది” అని సమాధానం ఇవ్వడం వంటివి ఆ వీడియోలో ఉన్నాయి. ఈ వీడియోపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందిస్తూ, ఇది అమానవీయమని, రైతుల పట్ల ఇలాగేనా వ్యవహరించేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని కోరారు.అయితే, ఈ వివాదంపై రైతు ఏసు శనివారం మరో వీడియో విడుదల చేసి అసలు విషయం వెల్లడించారు. సోషల్ మీడియాలో ప్రచారంలో ఉన్న సంభాషణ ఆరు నెలల క్రితం జరిగిందని స్పష్టం చేశారు. 30 ఏళ్లుగా ఉన్న తమ భూ వివాదాన్ని తహసీల్దార్ స్వామి చొరవ తీసుకుని పరిష్కరించారని, ఆయన వల్లే తమకు భూసేకరణ పరిహారం డబ్బులు అందాయని తెలిపారు.మరోవైపు, తహసీల్దార్ స్వామి కూడా దీనిపై వివరణ ఇచ్చారు. రైతుతో ఉన్న చనువు వల్లే అలా మాట్లాడానని, అంతకుముందు రైతు పలుమార్లు పురుగుల మందు తాగి చనిపోతానని చెప్పడంతో ఆ ఉద్దేశంతోనే అన్నానని తెలిపారు. కార్యాలయంలోని కొందరు సిబ్బంది అసూయతో వీడియోలోని కొంత భాగాన్ని మాత్రమే కత్తిరించి దుష్ప్రచారం చేస్తున్నారని ఆయన ఆరోపించారు.రైతు స్వయంగా క్లారిటీ ఇచ్చినప్పటికీ, ఈ వీడియో ఇంకా సోషల్ మీడియాలో ప్రచారంలో ఉండటంతో వివాదం కొనసాగుతోంది. ఈ ఘటనపై ఉన్నతాధికారులు విచారణ జరుపుతున్నట్లు సమాచారం.

స్పీడ్ పెంచాలంటూ హైకోర్టులో ఈడీ వాదనలు



మొదటి పేజి తరువాయి

జగన్‌తో పాటు నిందితులు రోజూ కోర్టుకు హాజరు కావాలని అభ్యర్థన

ఇప్పటికే ఉన్న పిటిషన్లతో కలిపి విచారిస్తామన్న హైకోర్టు

తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ పి. శ్యామ్ కోటేశ్వరరావు, జస్టిస్ నందికొండ నర్సింగ్‌రావులతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టింది. ఈడీ తరఫున అదనపు సొలిసిటర్ జనరల్ బి. నరసింహ శర్మ వాదనలు వినిపిస్తూ.. న్యాయమూర్తుల బదిలీలు, నిందితులు వరుసగా డిశ్చార్జ్ పిటిషన్లు దాఖలు చేయడం వంటి పరిణామాల వల్ల ఏళ్లుగా విచారణలో ఆశించిన పురోగతి లేదని ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. ఆర్థిక నేరాల తీవ్రతపై సుప్రీంకోర్టు గతంలో చేసిన వ్యాఖ్యలను కూడా ఈ సందర్భంగా ఆయన ప్రస్తావించారు.ఈ కేసుల నేపథ్యాన్ని పరిశీలిస్తే.. దివంగత వైఎస్ రాజశేఖర రెడ్డి హయాంలో ‘క్విడ్-ప్రో-కో’ పద్ధతిలో జగన్‌కు చెందిన జగతి పబ్లికేషన్స్, భారతి సిమెంట్స్ వంటి కంపెనీల్లోకి పెట్టుబడులు మళ్లాయన్న ఆరోపణలపై 2011లో సీబీఐ కేసు నమోదు చేసింది. ఆ తర్వాత ఈ వ్యవహారంలో సీబీఐ 11, ఈడీ 9 చొప్పున ఛార్జిషీట్లు దాఖలు చేశాయి.ఈడీ వాదనలను పరిగణనలోకి తీసుకున్న ధర్మాసనం.. ఇదే అంశంపై హరిరామ జోగయ్య దాఖలు చేసిన ప్రజాప్రయోజన వ్యాజ్యంతో పాటు మరికొన్ని సుమోటో పిటిషన్లు ఇప్పటికే పెండింగ్‌లో ఉన్నాయని గుర్తుచేసింది.

2027లో గోవాలోనూ ప్రభుత్వం ఖాయం



మొదటి పేజి తరువాయి

రావణ్ అంటే బీజేపీ, రాముడు అంటే కాంగ్రెస్ పార్టీ అని, రావణ్‌ను ఓడించాలంటే ప్రజలంతా రాముడికి మద్దతుగా నిలబడాలని పిలుపునిచ్చారు.రెండుసార్లు గోవా ప్రజలు మోసపోయారు, మూడోసారి కూడా బీజేపీని నమ్మి మోసపోవద్దని, కాంగ్రెస్ పార్టీకి కాకుండా ఏ పార్టీకి ఓటు వేసినా అది బీజేపీకే చేరుతుందని రేవంత్ పేర్కొన్నారు. ‘దేశంలోనే ప్రఖ్యాతిగాంచిన గోవాలో డ్రగ్స్, ల్యాండ్ మాఫియా రాజ్యమేలా? మీరే ఆలోచన చేయండి. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడాల్సిన అవసరం కాంగ్రెస్ పార్టీ కోసం కాదని, గోవా ప్రజల కోసమేనని స్పష్టం చేశారు.

రాహుల్ ఏకం చేస్తుంటే.. మోదీ విభజిస్తున్నారు

రాహుల్‌గాంధీ దేశ ప్రజలను ఏకం చేయడానికి ప్రయత్నిస్తుంటే, మోదీ విభజించడానికి ప్రయత్నిస్తున్నారని సీఎం రేవంత్‌రెడ్డి విమ్శించారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా నోస్, ఐస్ బీజేపీ ఫ్రంట్ ఆర్గనైజేషన్‌గా పని చేస్తాయి, ఇప్పుడు వాటితో కూడా బీజేపీకి ప్రయోజనం లేకుండా పోయిందని ఎద్దేవా చేశారు. అందుకే ఈసీ జ్ఞానేష్‌కుమార్‌ను అడ్డంపెట్టుకొని ఓట్లు తొలగించే ప్రయత్నం చేస్తుందని మండిపడ్డారు.కాంగ్రెస్‌కు అనుకూలంగా ఉండే పేదలు, దళితులు, మైనారిటీలు, ఆదివాసీల ఓట్లను బీజేపీ టార్గెట్ చేసిందని ఆరోపించారు. బీజేపీ కుట్రలకు దేశ ప్రజలు త్వరలోనే చరమగీతం పాడబోతున్నారని పేర్కొన్నారు.2026 మాన్‌సూన్‌లో కేరళలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిందని, 2027 మాన్‌సూన్‌లో గోవాలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు కాబోతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఢిల్లీ ఎర్ర కోటపై మూడు రంగుల జెండా ఎగరడం ఖాయం అన్నారు.

ఇంటర్నెట్‌పై ఆంక్షలు వద్దు

మొదటి పేజి తరువాయి

శాంతియుత నిరసనకారులను అక్రమంగా నిర్బంధించరాదని స్పష్టీకరణ

నిరసనల వేళ ఆంక్షలపై దాఖలైన పిటిషన్లపై ప్రత్యేక విచారణ

ఇంటర్నెట్, మెట్రో సేవలు పునరుద్ధరించామని కోర్టుకు తెలిపిన కేంద్రం



ప్రధాన ఎన్నికల కమిషనర్‌కు సంబంధించిన డిమాండ్లతో నిన్న ఢిల్లీలో జరిగిన నిరసనల సందర్భంగా అధికారులు భారీ ఆంక్షలు విధించారు. పలు మెట్రో స్టేషన్లను మూసివేయడం, నిరసనకారులను అక్రమంగా అదుపులోకి తీసుకున్నారన్న ఆరోపణలపై సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలయ్యాయి. ఈ పిటిషన్లపై జస్టిస్ జాయ్‌మాల్య బాగ్చి, జస్టిస్ వి.మోహనలతో కూడిన ధర్మాసనం ఆదివారం ప్రత్యేకంగా విచారణ చేపట్టింది.ఈ సందర్భంగా ధర్మాసనం పలు కీలకమైన మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చింది. చట్టబద్ధమైన నిబంధనలకు లోబడి ప్రజలు, వాహనాల స్వేచ్ఛాయుత రాకపోకలకు అనుమతించాలని స్పష్టం చేసింది. చట్ట ప్రకారం కాకుండా ఇంటర్నెట్ సేవలకు ఎలాంటి అంతరాయం కలిగించరాదని తేల్చి చెప్పింది. నిర్దిష్ట ప్రాంతాల్లో ఆంక్షలు విధించిన చోట మినహా, శాంతియుతంగా సమావేశమయ్యే వారిని అక్రమంగా నిర్బంధించకూడదని ధర్మాసనం స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది.విచారణ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం తన వాదనలు వినిపించింది. ఢిల్లీలో ఇంటర్నెట్ సేవలను ఇప్పటికే పునరుద్ధరించామని, మెట్రో కార్యకలాపాలు కూడా పూర్తిగా సాధారణ స్థితికి వచ్చాయని కోర్టుకు తెలియజేసింది. ఇరుపక్షాల వాదనలు విన్న ధర్మాసనం, మెట్రో స్టేషన్ల మూసివేతపై వ్యక్తమైన ఆందోళనలను పరిగణనలోకి తీసుకుని దీనిపై మరిన్ని వివరాలు సమర్పించాలని కోరుతూ తదుపరి విచారణను మంగళవారానికి వాయిదా వేసింది.

ట్రిపుల్ ఇంజిన్ సర్కార్‌పై చంద్రబాబు ధీమా

మొదటి పేజి తరువాయి

మరోవైపు, విజయవాడలో జరగనున్న శరన్నవరాత్రి ఉత్సవాలు, అభివృద్ధి పనులపై సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. ఇంద్రకీలాద్రిపై శరన్నవరాత్రి వేడుకలను విజయవంతం చేయాలని, విజయవాడ ఉత్సవ్ 2.0ను ఘనంగా నిర్వహించాలని దేవాదాయ, పర్యాటక శాఖలను, జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించారు. “అడవి తల్లి బాట” తొలి దశలో 1,976 కిలోమీటర్ల రహదారుల నిర్మాణం పూర్తి కావడం పట్ల జనసేన అధినేత పవన్ కల్యాణ్‌ను అభినందించారు.రాష్ట్రవ్యాప్తంగా పేదలకు శాశ్వత ఇంటి పట్టాల పంపిణీ ఒక ఉద్యమంలా సాగుతోందని చంద్రబాబు అన్నారు. విజయవాడ జాఫర్ సాహెబ్ కాలువ ప్రాంత వాసులకు పట్టాలు ఇవ్వాలని నిర్ణయించామని, సంక్రాంతికి నెల్లూరులో మరో 4,000 మందికి పట్టాలు అందిస్తామని తెలిపారు. ప్రస్తుతం కేంద్రం, రాష్ట్రంలో డబుల్ ఇంజిన్ ప్రభుత్వం ఉందని, స్థానిక ఎన్నికల్లో గెలిచి ట్రిపుల్ ఇంజిన్ సర్కార్‌ను ఏర్పాటు చేయడమే లక్ష్యమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. మిత్రపక్షాలైన టీడీపీ, జనసేన, బీజేపీ మధ్య సమన్వయంతో పనిచేసి స్థానిక ఎన్నికల్లో విజయం సాధించాలని సూచించారు. “ఆరోగ్యవంతమైన, సంపన్న, సంతోషకరమైన ఆంధ్రప్రదేశ్” నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యమని పునరుద్ఘాటించారు.

బాలాత్రిపుర సుందరిగా కనకదుర్గమ్మ

మొదటి పేజి తరువాయి



అమ్మవారి దర్శనం కోసం తెల్లవారుజాము నుంచే భక్తులు భారీ సంఖ్యలో ఇంద్రకీలాద్రికి తరలివచ్చారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆలయ అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేశారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా క్యూలైన్లను నిరంతరం పర్యవేక్షిస్తున్నారు.అలంకార ప్రాముఖ్యత విషయానికి వస్తే.. పండితుల ప్రకారం, బాలాత్రిపుర సుందరి దేవి అత్యంత శక్తివంతమైన దేవత. శ్రీచక్రంలోని ప్రథమ ఆవరణలో ఈమె కొలువై ఉంటుంది. బాల మంత్రాన్ని అత్యంత పవిత్రమైనదిగా భావిస్తారు. విద్యా ఉపాసకులకు ప్రప్రథమంగా ఈ మంత్రాన్నే ఉపదేశిస్తారు. బాలాత్రిపుర సుందరి అనుగ్రహం లభిస్తే మహాత్రిపుర సుందరి దేవి కటాక్షం సులభంగా సిద్ధిస్తుందని భక్తుల ప్రగాఢ విశ్వాసం.జాగ్రత్, స్వప్న, సుషుప్తి అనే మూడు అవస్థలకు అధిదేవత కాబట్టే ఆమెను ‘త్రిపుర’ అని పిలుస్తారు. ఈ మూడు స్థితుల్లో మనలోనే ఉంటూ విశ్వాన్ని పరిపాలిస్తుందని భక్తుల నమ్మకం. శరన్నవరాత్రుల్లో బాలాత్రిపుర సుందరి దేవి దర్శనం సంపూర్ణ ఫలదాయకమని ఆధ్యాత్మిక వేత్తలు చెబుతున్నారు.

భాగ్యనగరంలో డ్రైవర్‌లెస్ ట్యాక్సీలు..

మొదటి పేజి తరువాయి


సీఎం రేవంత్ రెడ్డికి సాధ్యాసాధ్యాల నివేదికను వివరించిన అధికారులు

పీపీపీ పద్ధతిలో చేపట్టాలని ప్రభుత్వం యోచన

మెట్రో స్టేషన్ల నుంచి లాస్ట్ మైల్ కనెక్టివిటీ కల్పించడమే లక్ష్యం

శుక్రవారం సచివాలయంలో జరిగిన సమావేశంలో, లీ అసోసియేట్స్ సంస్థ రూపొందించిన సాంకేతిక, ఆర్థిక సాధ్యాసాధ్యాల నివేదికను అధికారులు సీఎంకు వివరించారు. ఈ ప్రాజెక్టును పబ్లిక్-ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్ (పీపీపీ) పద్ధతిలో చేపట్టాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ నెట్‌వర్క్‌ను ప్రధానంగా నాలుగు కారిడార్లలో ప్రతిపాదించారు. అవి.. కూకట్‌పల్లి-రాయదుర్గం (7.62 కి.మీ.), రాయదుర్గం-నాలెడ్జ్ సిటీ (12.83 కి.మీ.), రాయదుర్గం/హైటెక్ సిటీ-ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ (14.01 కి.మీ.), సచివాలయం-ఎన్టీఆర్ మార్గ్ (6.36 కి.మీ.).ఈ ప్రాజెక్టు పూర్తయితే 2030 నాటికి రోజుకు 5.42 లక్షల మంది, 2050 నాటికి 20.31 లక్షల మంది ప్రయాణిస్తారని నివేదిక అంచనా వేసింది. ప్రస్తుతం ముంబైలోని బాంద్రా-కుర్లా కాంప్లెక్స్‌లో దేశంలోనే తొలి పాడ్ ట్యాక్సీ ప్రాజెక్ట్ నిర్మాణంలో ఉంది.ఈ ప్రతిపాదనపై స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నగరంలో రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో పీఆర్‌టీఎస్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మెట్రో, ఎంఎంటీఎస్, బస్ స్టేషన్లతో దీన్ని అనుసంధానించాలని సూచించారు. ప్రపంచంలోని ఉత్తమ పీఆర్‌టీఎస్ వ్యవస్థలను అధ్యయనం చేసి, పనులను త్వరగా ప్రారంభించాలని దిశానిర్దేశం చేశారు. ఈ వ్యవస్థలో డ్రైవర్లు లేకుండా ఎలివేటెడ్ ట్రాక్‌లపై నడిచే చిన్న పాడ్‌లు (3 నుంచి 6 మంది సామర్థ్యం) ఉంటాయి. అయితే, ప్రాజెక్ట్ మొత్తం వ్యయం, టికెట్ ధరలు, నిర్మాణ గడువు వంటి వివరాలు ఇంకా ఖరారు కావాల్సి ఉంది.

హైదరాబాద్‌లో దారుణం: పెళ్లి పేరుతో 9 ఏళ్లుగా వితంతువుపై అత్యాచారం.. సీఐ అరెస్ట్!



భర్త చనిపోయిన మహిళను మోసం చేసిన ఖైరతాబాద్ డీఐ బాలస్వామి

భార్య విషయం దాచి, ఆత్మహత్య చేసుకుంటానని బ్లాక్‌మెయిల్

బాధితురాలి ఫిర్యాదుతో రంగంలోకి పోలీసులు.. అరెస్ట్

ఇప్పటికే మరో మహిళ విషయంలోనూ బాలస్వామిపై ఆరోపణలు

హైదరాబాద్, అక్టోబర్11(సామాన్యుడి అస్త్రం)

పెళ్లి చేసుకుంటానని నమ్మించి, తొమ్మిదేళ్లుగా ఓ మహిళపై లైంగిక దాడికి పాల్పడిన ఆరోపణలపై హైదరాబాద్ పోలీసులు ఓ సర్కిల్ ఇన్స్‌పెక్టర్‌ను అరెస్ట్ చేశారు. ఖైరతాబాద్ పోలీస్ స్టేషన్‌లో డిటెక్టివ్ ఇన్స్‌పెక్టర్‌గా (డీఐ) పనిచేస్తున్న బాలస్వామిని సైదాబాద్ పోలీసులు అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలించారు. భర్త మరణించి ఒంటరిగా ఉన్న మహిళను మోసం చేసిన ఈ ఘటన సంచలనం సృష్టిస్తోంది.నల్గొండ జిల్లాకు చెందిన మహిళకు 2008లో వివాహం కాగా, ఓ కుమారుడు ఉన్నాడు. 2015లో ఆమె భర్త ప్రమాదానికి గురై మంచానికే పరిమితమయ్యాడు. ఈ క్రమంలో, 2016లో ఓ పని మీద చంద్రాయణగుట్ట పోలీస్ స్టేషన్‌కు వెళ్లిన ఆమెకు అప్పటి అడ్మిన్ ఎస్సై బాలస్వామితో పరిచయం ఏర్పడింది. తాను అవివాహితుడినని చెప్పి ఆమెకు దగ్గరయ్యాడు. త్వరలోనే పెళ్లి చేసుకుంటానని నమ్మించడంతో, అనారోగ్యంతో ఉన్న తన భర్త ఎక్కువ కాలం బతకరని వైద్యులు చెప్పిన నేపథ్యంలో ఆమె కూడా అంగీకరించింది.ఈ క్రమంలో వారిద్దరూ శారీరకంగా దగ్గరయ్యారు. కొంతకాలానికి బాలస్వామికి అప్పటికే పెళ్లయిన విషయం బాధితురాలికి తెలిసింది. దీనిపై నిలదీయగా.. భార్యతో గొడవలున్నాయని, విడాకులు తీసుకుని ఆమెను పెళ్లి చేసుకుంటానని నమ్మబలికాడు. బాధితురాలు అతడిని దూరం పెట్టడంతో, రైలు కిందపడి ఆత్మహత్య చేసుకుంటానంటూ ఎమోషనల్ బ్లాక్‌మెయిల్ చేసి మళ్లీ ఆమెను లొంగదీసుకున్నాడు.2021లో బాధితురాలి భర్త మరణించడంతో, బాలస్వామి ఆమెతో సహజీవనం కొనసాగించాడు. అయితే 2025 జనవరి నుంచి ఆమెను దూరం పెట్టడం మొదలుపెట్టాడు. దీంతో మోసపోయానని గ్రహించిన బాధితురాలు, ఇన్నాళ్లుగా తనను శారీరకంగా వాడుకుని వదిలేశాడని ఆరోపిస్తూ సైదాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసిన పోలీసులు బాలస్వామిని అరెస్ట్ చేశారు.కాగా, బాలస్వామి గతంలో భవానీనగర్ ఎస్‌హెచ్‌వోగా ఉన్నప్పుడు కూడా మరో మహిళతో వివాదంలో చిక్కుకున్నారని, అప్పుడు కూడా ఉన్నతాధికారులకు ఫిర్యాదు అందడంతో అతడిని ఖైరతాబాద్ డీఐగా బదిలీ చేశారని తెలుస్తోంది. తాజా ఘటనతో అతడిని సస్పెండ్ చేసే అవకాశాలున్నట్లు సమాచారం.

ఓట్ల తొలగింపుపై సవాల్



హైదరాబాద్, అక్టోబర్11(సామాన్యుడి అస్త్రం)

తెలంగాణలో ఓట్ల తొలగింపు అంశంపై రాజకీయ వాడీవేడి పెరుగుతోంది. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు)కు మంత్రి పొన్నం ప్రభాకర్(సవాల్ విసిరారు. ఓట్లు కోల్పోయిన వారిని తిరిగి తీసుకొస్తానని చెబుతున్నారని ప్రస్తావించిన ఆయన.. అందుకు తేదీ, సమయం ప్రకటించాలని డిమాండ్ చేశారు.దేశవ్యాప్తంగా సుమారు 13 కోట్ల మంది ఓట్లు తొలగించారని పొన్నం ప్రభాకర్ ఆరోపించారు. హైదరాబాద్‌లో 40 లక్షల ఓట్లు గల్లంతయ్యాయని, రాష్ట్రవ్యాప్తంగా ఓటర్ల జాబితా సవరణ పేరుతో 70 లక్షల ఓట్లను తొలగించారని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు చెందిన ఓట్ల తొలగింపుపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు సమాధానం చెప్పాలని ప్రశ్నించారు.ఓట్ల తొలగింపుపై రాజకీయ ప్రకటనలకే పరిమితం కాకుండా సంబంధిత రికార్డులను పరిశీలించాలని పొన్నం ప్రభాకర్ సూచించారు. ఓట్లు తొలగించబడిన అంశంపై పూర్తి వివరాలను ప్రజల ముందుంచి వాస్తవాలను వెల్లడించాలని డిమాండ్ చేశారు. ఓటర్ల జాబితా సవరపై అధికార, ప్రతిపక్ష నేతల మధ్య సాగుతున్న ఈ వివాదం తెలంగాణ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది.సర్ (ఎస్ఐఆర్)' వల్ల ఓటు హక్కు కోల్పోయిన వారిని ఆధారాలతోపాటు తీసుకొస్తా. తేదీ, సమయం బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు చెప్పాలి' అని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదివారం ఓ ప్రకటనలో సవాల్ చేశారు. 'సర్' వ్యతిరేక ఆందోళనలను తప్పు బట్టడంతోపాటు ఈ ప్రక్రియలో ఓటు హక్కు కోల్పోయిన వారు ఉన్నారా? అని రాంచందర్‌రావు అన్న నేపథ్యంలో మంత్రి పొన్నం స్పందించారు.

డేటా సెంటర్ల ఏర్పాటులో వాటి భద్రత, గోప్యత కీలకం: మంత్రి శ్రీధర్ బాబు



హైదరాబాద్, అక్టోబర్ 11:(సామాన్యుడి అస్త్రం)

డేటా రక్షణ, గోప్యతకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు తెలిపారు. డేటా గోప్యతను కాపాడటం, డిజిటల్ వ్యవస్థలను సురక్షితంగా ఉంచడం అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. డేటా సెంటర్ల ఏర్పాటులో వాటి భద్రత, గోప్యత కీలక అంశాలని ఆయన వివరించారు. ఆదివారం హైదరాబాద్‌లో బిలియన్స్ ఏఐ సెంటర్ ను మంత్రి శ్రీధర్ బాబు ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఏఐ సాధనాలను ఉపయోగించేటప్పుడు అవి ఎంత బాధ్యతాయుతంగా పనిచేస్తున్నాయో పరిశీలించాల్సి ఉందన్నారు. ఏఐ వినియోగంలో బాధ్యత, పారదర్శకత, జవాబుదారీతనం అత్యంత ముఖ్యమని ేపంొ్కన్నాంరు. సాంకేతికతను ఉపయోగించుకోవడంతోపాటు దాని ద్వారా ఎదురయ్యే సవాళ్లపైనా దృష్టి పెట్టాల్సి ఉందన్నారు. విద్యార్థులకు ఉపయోగపడే సాంకేతిక పరిష్కారాలను ప్రోత్సహించాల్సిన ఆవశ్యకతను ఈ సందర్భంగా ఆయన నొక్కి చెప్పారు. డిజిటల్ భద్రతకు ప్రాధాన్యమిస్తూ సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించుకోవాలని పేర్కొన్నారు. సంప్రదాయ విద్యా విధానాలకు సాంకేతికతను జోడించడం ద్వారా మెరుగైన ఫలితాలు సాధించవచ్చని తెలిపారు.విద్యా రంగంలో సాంకేతిక పరిజ్ఞానం కీలక మార్పులు తీసుకొస్తోందని అన్నారు. ఏఐ ఆధారిత పరిష్కారాలు విద్యార్థుల అభ్యాస ప్రక్రియను మరింత మెరుగుపరుస్తాయని ఆకాంక్షించారు. విద్యార్థులు ప్రాక్టీస్, లెర్నింగ్ కోసం ఎడ్యుకేషన్ టెక్నాలజీని వినియోగించుకోవడం సంతోషకరమని చెప్పారు. నీట్ పేపర్ లీక్ తర్వాత .. డేటా లీక్ అరికట్టాల్సిన అవసరం మరింత పెరిగిందని అన్నారు.ఇంపాక్ట్ -2025 సర్వే ప్రకారం.. ఎడ్యుకేషన్ టెక్నాలజీని ఉపయోగిస్తున్న పిల్లల్లో 77 శాతం మంది ప్రాక్టీస్, లెర్నింగ్ కోసం వినియోగిస్తున్నారని వివరించారు. విద్యా సంస్థల్లో ఎదురయ్యే సమస్యలకు సాంకేతిక పరిష్కారాలు అందుబాటులోకి రావాల్సి ఉందని అన్నారు. డిజిటల్ వ్యవస్థల భద్రత, డేటా విశ్లేషణలో ఆధునిక సాంకేతికత కీలక పాత్ర పోషిస్తుందని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు.

నాలుగైదు రోజుల్లో ఎమ్మెల్సీ అభ్యర్థుల ప్రకటన



హైదరాబాద్, అక్టోబర్ 11:(సామాన్యుడి అస్త్రం)

గ్రాడ్యుయేషన్ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో నాలుగైదు రోజుల్లో అభ్యర్థులను ప్రకటిస్తామని తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు తెలిపారు. ఆదివారం హైదరాబాద్‌లో ఆయన మాట్లాడుతూ.. ఇప్పటికే తమ పార్టీ నేతలు ఓటర్ ఎన్‌రోల్‌మెంట్ ప్రక్రియపై పూర్తి ఫోకస్ పెట్టారని చెప్పారు. ఈ ఎన్నికల్లో తాను పోటీ చేయాలా? వద్దా? అనేది పార్టీ నిర్ణయం తీసుకుంటుందని స్పష్టం చేశారు. పార్టీ ఆదేశాలకు కట్టుబడి ఉంటామని అన్నారు. ఎమ్మెల్సీ అభ్యర్థి ఆశావాహుల పేర్లు ఇప్పటికే అధిష్ఠానానికి పంపించామని వివరించారు. తుది నిర్ణయం అధిష్ఠానానిదేనని టీ బీజేపీ చీఫ్ రాంచందర్ రావు పేర్కొన్నారు.అంతకుముందు తెలంగాణ బీజేపీ చీఫ్ రాంచందర్ రావు అధ్యక్షతన రాష్ట్ర బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ప్రధాని నరేంద్ర మోదీ విజయవంతంగా 25 సంవత్సరాల ప్రజా పరిపాలనను పూర్తి చేసుకున్న శుభ సందర్భాన్ని పురస్కరించుకుని ఆయనకు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. ఈ భేటీకి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, ఎంపీలు లక్ష్మణ్, ఈటల రాజేందర్‌తోపాటు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు హాజరయ్యారు. తెలంగాణలో రెండు గ్రాడ్యుయేషన్ ఎమ్మెల్సీ ఎన్నికలకు నోటిఫికేషన్ వెలువడింది. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ ఇద్దరు అభ్యర్థుల పేర్లను ప్రకటించింది. అలాగే బీఆర్ఎస్ కూడా అభ్యర్థుల ఎంపికపై కసరత్తు చేస్తోంది.

ఎమర్జెన్సీ గురించి రాహుల్ ముందు నేర్చుకోవాలి: కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

ఇప్పుడున్నది ఎమర్జెన్సీ కాదు, ముందు జాగ్రత్త చర్యలేనన్న కిషన్ రెడ్డి

ప్రజాస్వామ్యంపై పాఠాలు చెప్పే అర్హత కాంగ్రెస్‌కు లేదని విమర్శ

తెలంగాణకు వచ్చి చూడాలంటూ రాహుల్ గాంధీకి సవాల్

బీజేపీ కార్యక్రమాలను రేవంత్ సర్కార్ అడ్డుకుంటోందని ఆరోపణ

దేశంలో అశాంతికి కొన్ని శక్తులు కుట్ర పన్నుతున్నాయని వ్యాఖ్య



హైదరాబాద్, అక్టోబర్11(సామాన్యుడి అస్త్రం)

నిజమైన ఎమర్జెన్సీ అంటే ఏమిటో, ఆ సమయంలో ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడ్డారో రాహుల్ గాంధీ ముందుగా తెలుసుకోవాలని కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి హితవు పలికారు. తెలంగాణలో రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపక్ష బీజేపీని ఎలా అణచివేస్తోందో స్వయంగా చూడటానికి రావాలని ఆయన రాహుల్‌ను ఆహ్వానించారు.ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం విధిస్తున్న ఆంక్షలను, 1975లో ఇందిరా గాంధీ విధించిన ఎమర్జెన్సీతో విపక్షాలు పోల్చడంపై కిషన్ రెడ్డి స్పందించారు. ఇవి ఎమర్జెన్సీ కాదని, దేశంలో అశాంతి సృష్టించేందుకు కొన్ని దేశ వ్యతిరేక, అంతర్జాతీయ శక్తులు ప్రయత్నిస్తున్నాయని, అందుకే ముందుజాగ్రత్త చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు. విపక్షాలు లేనిపోని సమస్యలను సృష్టించి వ్యవస్థను దెబ్బతీయాలని చూస్తున్నాయని ఆయన ఆరోపించారు.ప్రజాస్వామ్యం పేరుతో కాంగ్రెస్ పార్టీ తమకు నీతులు చెప్పాల్సిన అవసరం లేదని కిషన్ రెడ్డి అన్నారు. "1975లో కాంగ్రెస్ వేలాది మందిని జైళ్లలో పెట్టింది, మీడియాపై నిషేధం విధించింది, పౌరుల హక్కులను కాలరాసింది" అని ఆయన గుర్తుచేశారు. తెలంగాణలో తాము శాంతియుతంగా కార్యక్రమాలు చేయాలన్నా హైకోర్టు అనుమతి తీసుకోవాల్సి వస్తోందని, ఇక్కడి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపక్షాలపై ఎలాంటి ఆంక్షలు విధిస్తోందో రాహుల్ వచ్చి చూడాలని ఆయన అన్నారు.ప్రధాని నరేంద్ర మోదీ పుట్టినరోజును పురస్కరించుకుని బీజేపీ దేశవ్యాప్తంగా నెల రోజుల పాటు 'సేవా సంకల్ప్ అభియాన్' నిర్వహిస్తోందని కిషన్ రెడ్డి తెలిపారు. ఇందులో భాగంగా ప్రజలకు సేవ చేయడం, వైద్య శిబిరాలు నిర్వహించడం, ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలపై అవగాహన కల్పించడం వంటివి చేపడుతున్నామని ఆయన వివరించారు.

పట్టణ స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లు..

పట్టణ స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లపై రాష్ట్ర ప్రభుత్వం కొత్త జీవో జారీ
ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లు కలిపి 50 శాతం మించకూడదని స్పష్టీకరణ
మేయర్లు, చైర్‌పర్సన్లు, వార్డు సభ్యుల స్థానాలకు రొటేషన్ పద్ధతిలో రిజర్వేషన్లు
సుప్రీంకోర్టు 'ట్రిపుల్ టెస్ట్' ఆధారంగా రిజర్వేషన్లను ఖరారు చేసిన సర్కార్
డెడికేటెడ్ కమిషన్ సిఫార్సులకు ఆమోదం తెలుపుతూ ఉత్తర్వులు



అమరావతి,అక్టోబర్11(సామాన్యుడి అస్త్రం)

ఆంధ్రప్రదేశ్‌లో పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సంబంధించి ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. మున్సిపాలిటీలు, నగర పంచాయతీలు, మున్సిపల్ కార్పొరేషన్లలో బీసీ రిజర్వేషన్లను ఖరారు చేస్తూ కూటమి ప్రభుత్వం శనివారం నూతన మార్గదర్శకాలతో ఉత్తర్వులు జారీ చేసింది. ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు కేటాయించే మొత్తం రిజర్వేషన్లు 50 శాతానికి మించకూడదని ఈ జీవోలో స్పష్టంగా పేర్కొంది. సుప్రీంకోర్టు, ఏపీ హైకోర్టు గతంలో ఇచ్చిన తీర్పులకు అనుగుణంగా ఈ నిబంధనను తప్పనిసరి చేసింది. ఈ మేరకు మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్. సురేశ్ కుమార్ జీవో ఎంఎస్ నంబర్-251ను విడుదల చేశారు.రిజర్వేషన్ల ఖరారు కోసం సుప్రీంకోర్టు నిర్దేశించిన 'ట్రిపుల్ టెస్ట్' విధానాన్ని ప్రభుత్వం కచ్చితంగా పాటించింది. దీని కోసం గతంలో ఏర్పాటు చేసిన రిటైర్డ్ ఐఏఎస్ అధికారి రాజీవ్ రంజన్ మిశ్రా నేతృత్వంలోని డెడికేటెడ్ కమిషన్ ఇచ్చిన సిఫార్సులకు ఆమోదం తెలిపింది. యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే, ఎస్‌జీఎస్‌డబ్ల్యూ డేటా ఆధారంగా పట్టణ ప్రాంతాల్లో బీసీల జనాభాను గుర్తించి, వారి రాజకీయ ప్రాతినిధ్యం కోసం ఈ రిజర్వేషన్లను కేటాయించినట్లు ప్రభుత్వం వివరించింది. రిజర్వేషన్ల కేటాయింపులో మొదట ఎస్టీలకు, ఆ తర్వాత ఎస్సీలకు, చివరగా బీసీలకు ప్రాధాన్యత ఇవ్వనున్నారు.మేయర్లు, మున్సిపల్ చైర్‌పర్సన్లు, వార్డు సభ్యుల స్థానాలకు రొటేషన్ పద్ధతిలో రిజర్వేషన్లు వర్తింపజేయనున్నారు. 2021లో అమలు చేసిన రిజర్వేషన్ సర్కిల్‌ను ఆధారంగా తీసుకుని తదుపరి రిజర్వేషన్లను ఖరారు చేయాలని ఆదేశించారు. అయితే, పునర్విభజన జరిగిన వార్డులలో మాత్రం రిజర్వేషన్ల సైకిల్ కొత్తగా ప్రారంభమవుతుందని జీవోలో పేర్కొన్నారు. గతంలో బీసీలకు 33.33 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ఇచ్చిన జీవోను హైకోర్టు నిలిపివేసిన నేపథ్యంలో, న్యాయపరమైన చిక్కులు లేకుండా తాజా ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మార్గదర్శకాల ప్రకారం తదుపరి చర్యలు తీసుకోవాలని మున్సిపల్ పరిపాలన శాఖ కమిషనర్‌ను ప్రభుత్వం ఆదేశించింది.

బ్రహ్మోత్సవాల్లో వీఐపీ సిఫార్సు లేఖలు బంద్



నేటి నుంచి తిరుమల శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాలు
సామాన్యుల కోసం ఆర్జిత సేవలు, వీఐపీ దర్శనాలు రద్దు
రేపు ఉదయం బంగారు తిరుచి, రాత్రి పెద్దశేష వాహన సేవ

సర్వదర్శనానికి 8 గంటల సమయం

అమరావతి,అక్టోబర్11(సామాన్యుడి అస్త్రం)

తిరుమల శ్రీవారి వార్షిక నవరాత్రి బ్రహ్మోత్సవాలు నేటి నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ ఉత్సవాల సందర్భంగా సామాన్య భక్తులకు ప్రాధాన్యమిస్తూ తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అన్ని రకాల ఆర్జిత సేవలను, వీఐపీ బ్రేక్ దర్శనాలను రద్దు చేసింది. ఈ రాత్రి 7 గంటలకు సేనాధిపతి విష్వక్సేనుల వారి ఊరేగింపుతో బ్రహ్మోత్సవాలకు శాస్త్రోక్తంగా అంకురార్పణ జరగనుంది.అక్టోబర్ 20వ తేదీ వరకు ఈ ఉత్సవాలు వైభవంగా నిర్వహించనున్నారు. రేపు (సోమవారం) ఉదయం 9 గంటలకు బంగారు తిరుచి ఊరేగింపు, రాత్రి 7 గంటలకు బ్రహ్మోత్సవాలలో తొలి వాహనమైన పెద్దశేష వాహన సేవ జరగనుంది. ఉత్సవాల నేపథ్యంలో ఈ నెల 20వ తేదీ వరకు ఎలాంటి ఆర్జిత సేవలు, ప్రత్యేక దర్శనాలు ఉండవని టీటీడీ స్పష్టం చేసింది. స్వయంగా వచ్చే ప్రొటోకాల్ ప్రముఖులు మినహా, వీఐపీ బ్రేక్ దర్శనాలకు సంబంధించిన సిఫార్సు లేఖలను స్వీకరించబోమని అధికారులు వెల్లడించారు.ప్రస్తుతం తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతోంది. సర్వదర్శనం కోసం 16 కంపార్ట్‌మెంట్లలో భక్తులు వేచి ఉన్నారు. టోకెన్లు లేని భక్తులకు స్వామివారి దర్శనానికి సుమారు 8 గంటల సమయం పడుతోంది. నిన్న (శనివారం) 79,737 మంది భక్తులు స్వామివారిని దర్శించుకోగా, హుండీ ద్వారా రూ. 3.71 కోట్ల ఆదాయం లభించింది. బ్రహ్మోత్సవాల నేపథ్యంలో భక్తులు భారీగా తరలివచ్చే అవకాశం ఉన్నందున టీటీడీ తాగునీరు, అన్నప్రసాదం, భద్రత పరంగా పటిష్టమైన ఏర్పాట్లు చేసింది.

చింత చెట్టు కింద కూర్చుని గిరిజనులతో పవన్ కల్యాణ్ మమేకం

గిరిజన గూడెంలో చింతచెట్టు కింద కూర్చుని ప్రజలతో మమేకమైన పవన్ కల్యాణ్
రాకోటలో 'మాటా-మంతి'.. గిరిజనుల సమస్యలకు అక్కడికక్కడే పరిష్కారాలు
పాఠశాలలు, ఆసుపత్రుల కోసం సుమారు రూ. 5 కోట్ల నిధులు మంజూరు
'అడవి తల్లి బాట 2.0'లో భాగంగా రూ. 2.29 కోట్లతో రహదారికి శంకుస్థాపన
గిరిజనుల సంప్రదాయ స్వాగతం మధ్య పర్యటన సాగించిన ఉప ముఖ్యమంత్రి

అమరావతి,అక్టోబర్11(సామాన్యుడి అస్త్రం)

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ ఆదివారం గిరిజన గూడెంలో పర్యటించి, అడవి బిడ్డలతో మమేకమయ్యారు. మారుమూల గ్రామానికి స్వయంగా వెళ్లి, చింతచెట్టు కింద రచ్చబండపై కూర్చుని వారి సమస్యలను ఓపికగా విన్నారు. అక్కడికక్కడే పరిష్కారాలు చూపుతూ, కోట్లాది రూపాయల అభివృద్ధి పనులకు ఆదేశాలు జారీ చేసి గిరిపుత్రుల్లో భరోసా నింపారు.పోలవరం జిల్లా, రంపచోడవరం నియోజకవర్గంలోని రాకోట గిరిశిఖర గ్రామంలో 'అడవి తల్లి బాట 2.0' కార్యక్రమానికి పవన్ కల్యాణ్ శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా కాకవాడ, రాకోట, సువర్ణవాడ, వేములకొండ గ్రామాలను కలిపే 3.4 కిలోమీటర్ల రహదారి నిర్మాణానికి రూ. 2.29 కోట్లతో శంకుస్థాపన చేశారు. అనంతరం రాకోట గ్రామంలో చింతచెట్టు కింద ఏర్పాటు చేసిన 'మాటా-మంతి' కార్యక్రమంలో పాల్గొన్నారు. రాకోటతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు తమ విద్య, వైద్య, మౌలిక వసతుల సమస్యలను ఆయన దృష్టికి తీసుకొచ్చారు.ప్రజల వినతులపై తక్షణమే స్పందించిన పవన్ కల్యాణ్, శిథిలావస్థలో ఉన్న రాకోట పాఠశాల పునరుద్ధరణకు రూ. 20 లక్షలు, గ్రామ ఆరోగ్య కేంద్రానికి రూ. 15 లక్షలు, హనుమాన్ ఆలయ అభివృద్ధికి రూ. 20 లక్షలు మంజూరు చేశారు. వీటితో పాటు పరిసర గిరిజన గ్రామాల్లో అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలలు, ఆరోగ్య కేంద్రాల నిర్మాణానికి వివిధ పథకాల కింద సుమారు రూ. 5 కోట్లు కేటాయిస్తున్నట్లు ప్రకటించారు.అంతకుముందు గ్రామానికి చేరుకున్న పవన్ కల్యాణ్‌కు గిరిజన మహిళలు పూలు చల్లుతూ, హారతులిచ్చి ఘనంగా స్వాగతం పలికారు. ఆయన స్థానిక ఎంపీపీ పాఠశాలను సందర్శించి చిన్నారులతో ముచ్చటించారు.





సీఎంకు ఉరవకొండ అభివృద్ధి నివేదిక.. ఎమ్మెల్యేలకు చంద్రబాబు కీలక సూచన



ఉరవకొండ అభివృద్ధి నివేదికను సీఎం చంద్రబాబుకు అందించిన మంత్రి పయ్యావుల
నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి పనుల వివరాలతో పుస్తకం రూపకల్పన
అభివృద్ధి పనులపై ప్రజలకు ఎప్పటికప్పుడు వివరించాలని ఎమ్మెల్యేలకు సీఎం సూచన
గత ప్రభుత్వ విధ్వంసం, తమ ప్రభుత్వ వికాసం మధ్య తేడా చెప్పాలన్న చంద్రబాబు

అమరావతి,అక్టోబర్11(సామాన్యుడి అస్త్రం)

ఆర్థిక మంత్రి, ఉరవకొండ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడితో అమరావతిలో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా తన నియోజకవర్గంలో కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ రూపొందించిన పుస్తకాన్ని సీఎంకు అందజేశారునియోజకవర్గ ప్రోగ్రెస్ కార్డు తరహాలో ఈ పుస్తకాన్ని రూపొందించినట్లు మంత్రి పయ్యావుల తెలిపారు. ఉరవకొండకు తాగునీటి సరఫరా, హంద్రీనీవా కాలువ వెడల్పు పనులు, కొత్త లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులు, గ్రామాల్లో సిమెంట్ రోడ్ల నిర్మాణం, నూతన భవనాల మంజూరు వంటి పనుల వివరాలను ఇందులో పొందుపరిచినట్లు సీఎంకు వివరించారు.ఈ నివేదికను పరిశీలించిన ముఖ్యమంత్రి చంద్రబాబు.. మంత్రి పయ్యావులను అభినందించారు. ఇదే సమయంలో ఎమ్మెల్యేలకు కీలక సూచనలు చేశారు. నియోజకవర్గాల్లో అభివృద్ధి పనులు చేయడంతో పాటు, వాటి వివరాలను ఎప్పటికప్పుడు ప్రజలకు వివరించాల్సిన బాధ్యత ఎమ్మెల్యేలపై ఉందని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన విధ్వంసానికి, ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో జరుగుతున్న వికాసానికి మధ్య తేడాను ప్రజలకు స్పష్టంగా వివరించాలని తెలిపారు. ఇందుకోసం ఎమ్మెల్యేలందరూ ఇలాంటి నివేదికలు, ప్రోగ్రెస్ కార్డులను ప్రజల ముందు ఉంచాలని అభిప్రాయపడ్డారు.తన నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు, లిఫ్ట్ ప్రాజెక్టులకు అనుమతులు మంజూరు చేసి సహకరిస్తున్నందుకు ముఖ్యమంత్రికి మంత్రి పయ్యావుల కేశవ్ ధన్యవాదాలు తెలిపారు.

అమ్మవారి ఆశీస్సులతో ఏపీ సుభిక్షంగా వర్ధిల్లాలి

ఆంధ్రప్రదేశ్ ప్రజలకు సీఎం చంద్రబాబు దసరా నవరాత్రుల శుభాకాంక్షలు
అధర్మంపై ధర్మం గెలిచిన పండుగ దసరా అని వ్యాఖ్య
ఇంద్రకీలాద్రి దుర్గమ్మ ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆకాంక్ష
రాష్ట్రం సుభిక్షంగా, ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు వెల్లడి

అమరావతి,అక్టోబర్11(సామాన్యుడి అస్త్రం)

ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ముఖ్యమంత్రి చంద్రబాబు దసరా శరన్నవరాత్రుల శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం (అక్టోబరు 11) ప్రారంభమవుతున్న నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని ఆయన సోషల్ మీడియా వేదికగా తన సందేశాన్ని పంచుకున్నారు. దుష్టశక్తులపై దైవశక్తి, అధర్మంపై ధర్మం సాధించిన విజయానికి దసరా పండుగ ప్రతీక అని చంద్రబాబు పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "నేడు ప్రారంభమవుతున్న శరన్నవరాత్రుల్లో అమ్మవారిని తొమ్మిది రోజుల పాటు భక్తిశ్రద్ధలతో ఆరాధించడం మన సంప్రదాయంలో ఎంతో విశిష్టమైనది. విజయవాడ ఇంద్రకీలాద్రిపై కొలువైన శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి దివ్య ఆశీస్సులు రాష్ట్ర ప్రజలందరిపై ఉండాలి" అని ఆకాంక్షించారు.అమ్మవారి కరుణాకటాక్షాలతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సుభిక్షంగా వర్ధిల్లాలని, ప్రతి ఇంటా ఆనందాలు వెల్లివిరియాలని చంద్రబాబు మనస్ఫూర్తిగా కోరుకున్నారు. రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షిస్తున్నట్లు ఆయన తన సందేశంలో పేర్కొన్నారు. హిందూ సంప్రదాయంలో దసరా పండుగకు, శరన్నవరాత్రి ఉత్సవాలకు ఉన్న ప్రాధాన్యతను ఆయన తన మాటల్లో గుర్తుచేశారు.



‘ఓట్ల చోరీ’ని ఆపాలి.. రేపు సుప్రీంకోర్టు వరకు ‘ఇండియా మార్చ్’.. భయపడకుండా రండి: రాహుల్ గాంధీ



ఎన్నికల ప్రక్రియపై సుప్రీంకోర్టుకు ఫిర్యాదు చేయనున్న విపక్షాలు
సోమవారం సుప్రీంకోర్టుకు మార్చ్ నిర్వహించాలని రాహుల్ గాంధీ పిలుపు
ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామాకు డిమాండ్
సీజేఐ అపాయింట్‌మెంట్ కోరుతూ లేఖ రాసినట్లు తెలిపిన ఖర్గే

శాంతియుత నిరసనకారులపై దాడులు జరిగాయని రాహుల్ ఆరోపణ

న్యూఢిల్లీ,అక్టోబర్11(సామాన్యుడి అస్త్రం)

ఎన్నికల ప్రక్రియలో అవకతవకలు జరుగుతున్నాయని, ‘ఓట్ల చోరీ’ జరుగుతోందని ఆరోపిస్తున్న ప్రతిపక్షాలు తమ పోరాటాన్ని మరింత ఉద్ధృతం చేశాయి. ఈ అంశాలపై భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) దృష్టికి తీసుకెళ్లేందుకు సోమవారం సుప్రీంకోర్టుకు మార్చ్ నిర్వహించనున్నట్లు ప్రకటించాయి. ఈ మార్చ్‌లో ప్రజలందరూ పాల్గొనాలని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పిలుపునిచ్చారు.ఈ మేరకు ఆదివారం ఆయన ఒక వీడియో సందేశాన్ని విడుదల చేశారు. “ఓట్ల చోరీకి ముగింపు పలకాలని, ఎలక్టోరల్ రోల్స్, ఈవీఎంలకు సంబంధించిన ఎస్ఐఆర్ ప్రక్రియను నిలిపివేయాలని, అలాగే ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ దేశం తరఫున సీజేఐ సూర్యకాంత్‌కు వినతిపత్రం సమర్పిస్తాం” అని రాహుల్ గాంధీ ఆ వీడియోలో తెలిపారు. “భయపడొద్దు. ప్రేమ, సోదరభావం, దేశభక్తితో కలిసి నడుద్దాం. రేపు యావత్ భారతదేశం సుప్రీంకోర్టుకు కదులుతుంది” అని ఆయన అన్నారు.మరోవైపు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కూడా ఈ విషయాన్ని ధ్రువీకరించారు. ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్ షా దేశంలో గందరగోళం, భయానక వాతావరణాన్ని సృష్టిస్తున్నారని ఆయన ఆరోపించారు. సీజేఐ అపాయింట్‌మెంట్ కోరుతూ తాను, రాహుల్ గాంధీ లేఖలు రాసినట్లు ఖర్గే వెల్లడించారు. సోమవారం సాయంత్రం 4 నుంచి 5 గంటల మధ్య సమయం కోరినట్లు తెలిపారు.శనివారం ఢిల్లీలో శాంతియుతంగా నిరసన తెలిపిన యువతపై పోలీసులు, బీజేపీ గూండాలు దాడి చేశారని రాహుల్ గాంధీ ఆరోపించారు. నరేంద్ర మోదీ, అమిత్ షా, అజిత్ దోవల్, మోహన్ భగవత్ వంటి వారు భారత ప్రజల గొంతు నొక్కలేరని, వారి పిరికిపంద చర్యలకు భయపడేది లేదని రాహుల్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఈ మార్చ్‌లో యువత, ప్రతిపక్ష పార్టీలు, పౌర సమాజ బృందాలు, ప్రజాస్వామ్యాన్ని విశ్వసించే ప్రతి ఒక్కరూ పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.

జ్ఞానేశ్ కుమార్‌కు ఏమైనా రహస్యాలు తెలుసా? అందుకే కాపాడుతున్నారా?: సీజేపీ నేత సౌరవ్ దాస్



సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా డిమాండ్‌తో ఢిల్లీలో కొనసాగుతున్న ఆందోళనలు
నిరసనలను అణిచివేసేందుకు నక్సల్, సరిహద్దు ప్రాంతాల నుంచి భద్రతా బలగాల తరలింపు
ఢిల్లీని కంటోన్మెంట్‌గా మార్చేశారని కాక్రోచ్ జనతా పార్టీ తీవ్ర ఆరోపణ
సామాన్యులను ఇబ్బంది పెట్టి ఉద్యమంపై వ్యతిరేకత సృష్టించేందుకు ప్రభుత్వ కుట్ర
ఢిల్లీలో సాధారణ పరిస్థితులు నెలకొల్పాలని సుప్రీంకోర్టు ఆదేశించడంపై సీజేపీ హర్షం

న్యూఢిల్లీ,అక్టోబర్11(సామాన్యుడి అస్త్రం)


ఎన్నికల ప్రధాన కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలన్న డిమాండ్‌తో సీజేపీ చేపట్టిన నిరసనలు దేశ రాజధాని ఢిల్లీలో తీవ్ర ఉద్రిక్తతలు దారితీశాయి. ఈ నిరసనలను అణిచివేసేందుకు కేంద్ర ప్రభుత్వం నక్సల్ ప్రభావిత, సరిహద్దు ప్రాంతాల నుంచి భద్రతా దళాలను ఢిల్లీకి తరలించిందని కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) ఆదివారం ఆరోపించింది. ఢిల్లీని ఓ కంటోన్మెంట్‌గా మార్చేశారని తీవ్రంగా విమర్శించింది.నివారణ అరెస్టు తర్వాత కోర్టు నుంచి విడుదలైన సీజేపీ సహ కన్వీనర్ సౌరవ్ దాస్ మీడియాతో మాట్లాడారు. “ఒక్క వ్యక్తిని కాపాడేందుకు దేశంలో భయానక వాతావరణం సృష్టిస్తున్నారు. జ్ఞానేశ్ కుమార్‌ను ఎందుకు కాపాడుతున్నారు? 2024 ఎన్నికలకు సంబంధించి లేదా బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఎన్నికలు జరిగిన తీరుపై ఆయనకు ఏమైనా రహస్యాలు తెలుసా?” అని సౌరవ్ దాస్ ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. సీఈసీ రాజీనామా చేసే వరకు తమ పోరాటం ఆగదని, ఈ నిరసనల్లో ప్రజలందరూ భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. “గత కొన్ని రోజులుగా ఢిల్లీ నగరాన్ని మొత్తం ఓ కంటోన్మెంట్‌గా మార్చేశారు. నిరసనలను అడ్డుకునేందుకు నక్సల్ ప్రాంతాలు, బెంగాల్, కశ్మీర్ నుంచి ప్రత్యేక దళాలను, సరిహద్దుల నుంచి బీఎస్ఎఫ్ సిబ్బందిని విమానాల్లో తరలించారు. దాదాపు 30,000 నుంచి 40,000 మంది భద్రతా సిబ్బందిని మోహరించారు” అని ఆరోపించారు.ప్రభుత్వం తీసుకుంటున్న ఈ చర్యల వల్ల సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సౌరవ్ దాస్ అన్నారు. “ఆందోళనకారులపై ప్రజల్లో వ్యతిరేకత సృష్టించేందుకే ప్రభుత్వం ఇలా చేస్తోంది. మెట్రో స్టేషన్లు మూసివేయడం, ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే రైళ్లను నిలిపివేయడం, దుకాణాలను బలవంతంగా మూయించడం వంటి చర్యలతో సామాన్యులను ఇబ్బంది పెడుతున్నారు. కానీ, ప్రభుత్వం పొరబడుతోంది. యువతపై జరుగుతున్న ఈ దౌర్జన్యాన్ని దేశమంతా గమనిస్తోంది” అని పేర్కొన్నారు. తమను అరెస్టు చేసే సమయంలో ఢిల్లీ పోలీసులు ఎలాంటి అధికారిక నోటీసులు ఇవ్వలేదని, ఫోన్లను స్వాధీనం చేసుకుని, సాక్ష్యాలను తారుమారు చేసేందుకు హ్యాక్ చేసి ఉండొచ్చని అనుమానం వ్యక్తం చేశారు.ఇదిలా ఉండగా, ఢిల్లీలో మెట్రో, రైల్వే సేవలను సాధారణ స్థితికి తీసుకురావాలని, ఇంటర్నెట్ కనెక్టివిటీకి అంతరాయం కలిగించవద్దని సుప్రీంకోర్టు అధికారులను ఆదేశించడాన్ని సీజేపీ న్యాయ వ్యవహారాల అధిపతి రత్న సింగ్ స్వాగతించారు. అయితే, కోర్టు ఆదేశాలు క్షేత్రస్థాయిలో ఎంతవరకు అమలవుతాయో చూడాలని ఆమె అన్నారు.

చెన్నైలో కొత్త మెట్రోకు పచ్చజెండా.. తొలి ప్రయాణం చేసిన ప్రధాని మోదీ, సీఎం విజయ్

చెన్నై మెట్రో ఫేజ్ 2లో కీలకమైన పూనమల్లి-వడపళని మార్గం ప్రారంభం
జెండా ఊపి రైలును ప్రారంభించి ప్రధాని మోదీ, సీఎం విజయ్
కొత్త మెట్రో రైలులో కలిసి ప్రయాణించిన ఇరువురు నేతలు
సుమారు రూ.4,900 కోట్ల వ్యయంతో 15 కిలోమీటర్ల మేర ఈ మార్గం నిర్మాణం
పశ్చిమ శివార్ల నుంచి నగర కేంద్రానికి తగ్గనున్న ప్రయాణ సమయం

న్యూఢిల్లీ,అక్టోబర్11(సామాన్యుడి అస్త్రం)

చెన్నై మహానగరంలో రవాణా వ్యవస్థను మరింత బలోపేతం చేసే దిశగా మరో కీలక ముందడుగు పడింది. చెన్నై మెట్రో రైల్ ఫేజ్ 2లో భాగంగా ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న పూనమల్లి–వడపళని మార్గాన్ని ప్రధాని నరేంద్ర మోదీ, తమిళనాడు ముఖ్యమంత్రి సి. జోసెఫ్ విజయ్ నేడు కలిసి ప్రారంభించారు. పోరూర్ బైపాస్ స్టేషన్‌లో జరిగిన కార్యక్రమంలో ఇరువురు నేతలు జెండా ఊపి తొలి రైలు సర్వీసును ప్రారంభించారు. అనంతరం కొత్త మెట్రో రైలులో కలిసి ప్రయాణించి, అందులోని సౌకర్యాలను పరిశీలించారు. కారిడార్ 4లో భాగంగా సుమారు రూ.4,900 కోట్ల వ్యయంతో ఈ కొత్త మార్గాన్ని నిర్మించారు. 15 కిలోమీటర్ల పొడవున్న ఈ మార్గంలో మొత్తం 11 ఎలివేటెడ్ స్టేషన్లు ఉన్నాయి. ఈ ప్రాజెక్టులో అత్యాధునిక సాంకేతికతను వినియోగించారు. ముఖ్యంగా, కొన్నిచోట్ల డబుల్ డెక్కర్ సెక్షన్‌ను నిర్మించడం ఈ మార్గం



ప్రత్యేకత. అంతేకాకుండా భవిష్యత్తులో డ్రైవర్ అవసరం లేకుండానే రైళ్లను నడిపేందుకు వీలుగా ఆధునిక సిగ్నలింగ్ వ్యవస్థను ఏర్పాటు చేశారు. ఇది రైళ్ల రాకపోకలలో కచ్చితత్వాన్ని, భద్రతను పెంచుతుంది.ఈ కొత్త మెట్రో కారిడార్ అందుబాటులోకి రావడంతో చెన్నై పశ్చిమ శివారు ప్రాంతాలైన పూనమల్లి వంటి ఏరియాల నుంచి వడపళని వంటి నగర కేంద్ర ప్రాంతాలకు ప్రయాణం సులభతరం కానుంది.

విజయవాడ ఉత్సవ్ 2.0: ఏపీ ప్రభుత్వానికి ప్రధాని మోదీ ప్రశంసల లేఖ



విజయవాడ ఉత్సవ్ 2.0 నిర్వహణపై ప్రధాని మోదీ హర్షం
ఏపీ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రికి అభినందనలు తెలుపుతూ లేఖ
దసరా ఉత్సవాలతో పాటు అక్టోబర్ 11 నుంచి వేడుకలు
ఈ ఉత్సవాలు పర్యాటకానికి కొత్త ఊపునిస్తాయని మోదీ ప్రశంస

న్యూఢిల్లీ,అక్టోబర్11(సామాన్యుడి అస్త్రం)

కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు చేతుల మీదుగా కార్యక్రమం ప్రారంభం
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న ‘విజయవాడ ఉత్సవ్ 2.0’ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ తన అభినందనలు తెలిపారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రికి ఆయన ఒక లేఖ రాశారు. విజయవాడలో ఈ ఉత్సవాలను నిర్వహించడం పట్ల ప్రధాని హర్షం వ్యక్తం చేశారు.ఆంధ్రప్రదేశ్ ఆర్థిక, సాంస్కృతిక, ఆధ్యాత్మిక జీవనంలో విజయవాడకు ఒక ప్రత్యేక స్థానం ఉందని ప్రధాని తన లేఖలో పేర్కొన్నారు. ఈ ఉత్సవాలు పారిశ్రామికవేత్తలకు కొత్త అవకాశాలు కల్పిస్తాయని, పర్యాటక రంగానికి తాజా ఉత్తేజాన్ని ఇస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. విజయవాడ ప్రజలకు, వారి సాంస్కృతిక వారసత్వానికి మధ్య ఉన్న బంధాన్ని ఈ వేడుకలు మరింత బలోపేతం చేస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంతో సంబంధం ఉన్న ప్రతి ఒక్కరికీ ఆయన శుభాకాంక్షలు తెలిపారు.దసరా ఉత్సవాలకు అనుగుణంగా ఇవాళ్టి (అక్టోబర్ 11) నుంచి విజయవాడ ఉత్సవ్ 2.0 వేడుకలు ప్రారంభం కానున్నాయి. నగరంలోని మకినేని బసవపున్నయ్య స్టేడియం, పున్నమి ఘాట్ సహా పలు ప్రాంతాలు ఈ ఉత్సవాలకు వేదికలుగా నిలవనున్నాయి. నగరం సాంస్కృతిక, ఆధ్యాత్మిక వారసత్వాన్ని ప్రపంచానికి చాటిచెప్పడంతో పాటు పర్యాటకాన్ని ప్రోత్సహించడం, స్థానిక ఆర్థిక అవకాశాలను మెరుగుపరచడం ఈ ఉత్సవాల ముఖ్య ఉద్దేశం.ఈ వేడుకలను కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు ప్రారంభించనున్నారు. ఈ ఉత్సవాలలో భాగంగా జాతీయ సరస్ మేళాను కూడా నిర్వహిస్తున్నారు. మహిళా స్వయం సహాయక సంఘాలు ఏర్పాటు చేసే స్టాళ్లు ఈ మేళాలో ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి. ఆధ్యాత్మిక పర్యాటకంపై దృష్టి పెట్టడంతో పాటు స్థానిక కళాకారులకు మద్దతు ఇవ్వడమే ఈ ఉత్సవాల ప్రధాన లక్ష్యమని ఎంపీ కేశినేని శివనాథ్ సహా నిర్వాహకులు చెబుతున్నారు. ప్రధాని నుంచి ప్రశంసలు రావడంతో ఈ కార్యక్రమంపై మరింత ఆసక్తి నెలకొంది.

డిజిటల్ అరెస్ట్ మోసం: రూ. 2.5 లక్షలు పోగొట్టుకుని విద్యార్థిని ఆత్మహత్య



డిజిటల్ అరెస్ట్ మోసానికి పాట్నాలో యువతి ఆత్మహత్య
సైబర్ నేరగాళ్లకు రూ. 2.5 లక్షలు సమర్పించుకున్న బాధితురాలు
ఇది హత్యేనని, పోలీసుల నిర్లక్ష్యమే కారణమని కుటుంబం ఆరోపణ
ఘటనా స్థలికి సమీపంలో మరో వ్యక్తి మృతదేహం లభ్యం
కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు

న్యూఢిల్లీ,అక్టోబర్11(సామాన్యుడి అస్త్రం)

సైబర్ నేరగాళ్లు పన్నిన ‘డిజిటల్ అరెస్ట్’ వలలో చిక్కుకుని ఓ యువతి ప్రాణాలు తీసుకుంది. ఈ దారుణ ఘటన బీహార్ రాజధాని పాట్నాలో చోటుచేసుకుంది. సుమారు రూ. 2.5 లక్షలు పోగొట్టుకోవడంతో పాటు నేరగాళ్ల వేధింపులు తట్టుకోలేక 22 ఏళ్ల గ్రాడ్యుయేట్ విద్యార్థిని ఆత్మహత్యకు పాల్పడినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు.వివరాల్లోకి వెళితే.. పాట్నాలోని కంకర్‌బాగ్ ప్రాంతానికి చెందిన యువతిని సెప్టెంబర్ నుంచి సైబర్ నేరగాళ్లు లక్ష్యంగా చేసుకున్నారు. తాము ప్రభుత్వ అధికారులమని నమ్మించి, చట్టపరమైన కేసులో ఇరికిస్తామని బెదిరించారు. ఈ ‘డిజిటల్ అరెస్ట్’ మోసంతో భయపడిపోయిన బాధితురాలు, వారు చెప్పినట్లు పలు ఖాతాలకు విడతలవారీగా రూ. 2.5 లక్షల వరకు బదిలీ చేసింది.అక్టోబర్ 5న ఇంటి నుంచి వెళ్లిన యువతి తిరిగి రాకపోవడంతో కుటుంబసభ్యులు అక్టోబర్ 6న పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో అక్టోబర్ 10, శుక్రవారం రోజున కుమ్రార్ సమీపంలోని రైల్వే ట్రాక్‌పై ఆమె మృతదేహాన్ని గుర్తించారు. అయితే, ఇది ఆత్మహత్య కాదని, హత్యేనని కుటుంబసభ్యులు ఆరోపిస్తున్నారు. తమ ఫిర్యాదుపై పోలీసులు సకాలంలో స్పందించి ఉంటే తమ కుమార్తె బతికేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రస్తుతం పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. బాధితురాలి ఫోన్ కాల్ రికార్డులు, బ్యాంక్ లావాదేవీలను పరిశీలిస్తున్నారు. ఢిల్లీ, కేరళ, ఉత్తరప్రదేశ్‌లోని బ్యాంకు ఖాతాలకు డబ్బులు బదిలీ అయినట్లు గుర్తించారు. కాగా, యువతి మృతదేహానికి 200 మీటర్ల దూరంలో మరో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం కూడా లభ్యం కావడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఈ రెండు మరణాలకు ఏమైనా సంబంధం ఉందా అనే కోణంలోనూ విచారణ జరుపుతున్నారు.

నానా పటేకర్ మృతిపై వీడిన సస్పెన్స్.. గుండెపోటుతోనే మరణం



నానా పటేకర్ మృతిపై క్లారిటీ ఇచ్చిన పోస్ట్‌మార్టం నివేదిక

తీవ్రమైన గుండెపోటు కారణంగానే ఆయన మరణించినట్లు నిర్ధారణ

అనుమానాస్పద మృతి కేసును మూసివేయనున్న గోవా పోలీసులు

కుమారుడు, బంధువులపై ఎలాంటి అనుమానాలకు తావులేదని స్పష్టం

పుణేలో గురువారం ప్రభుత్వ లాంఛనాలతో జరిగిన నానా అంత్యక్రియలు

న్యూఢిల్లీ,అక్టోబర్11(సామాన్యుడి అస్త్రం)

ప్రముఖ నటుడు నానా పటేకర్ మృతికి సంబంధించిన సస్పెన్స్‌కు తెరపడింది. ఆయన మరణం సహజమైనదేనని, తీవ్రమైన గుండెపోటు కారణంగానే ప్రాణాలు కోల్పోయారని తుది పోస్ట్‌మార్టం నివేదిక స్పష్టం చేసింది. గోవా మెడికల్ కాలేజ్ అండ్ హాస్పిటల్ (+వీజఽ) వైద్యుల బృందం ఈ నివేదికను గోవా పోలీసులకు అందజేసింది. ఈ విషయాన్ని పోలీసులు అధికారికంగా ధ్రువీకరించారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, గుండెకు రక్తాన్ని సరఫరా చేసే ప్రధాన ధమనిలో రక్తం గడ్డకట్టడంతో గుండెపోటు సంభవించి నానా పటేకర్ మరణించారు. పోస్ట్‌మార్టం నివేదిక వివరాలను కుటుంబ సభ్యులకు తెలియజేయగా, వారు కూడా అంగీకరించారని, ఎలాంటి అభ్యంతరాలు వ్యక్తం చేయలేదని పోలీసులు పేర్కొన్నారు.అక్టోబర్ 8వ తేదీ తెల్లవారుజామున 2:30 గంటల సమయంలో నానా పటేకర్ తన కుటుంబ స్నేహితుడికి వాట్సాప్ ద్వారా అనారోగ్యంగా ఉన్నట్లు సందేశం పంపారు. వెంటనే దోనా పౌలాలోని మణిపాల్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు సుమారు 45 నిమిషాల పాటు సీపీఆర్ చేసినప్పటికీ ఫలితం లేకపోవడంతో, ఆయన అప్పటికే మరణించినట్లు ప్రకటించారు.ఈ ఘటనపై పనాజీ పోలీసులు మొదట భారతీయ నాగరిక సురక్షా సంహిత (దీచీూా) సెక్షన్ 194 కింద అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేశారు. అయితే, తాజా పోస్ట్‌మార్టం నివేదికతో ఆయన మరణం సహజమైనదేనని తేలడంతో పాటు, కుమారుడు మల్హార్ పటేకర్, మేనల్లుడు ప్రసాద్ పటేకర్‌పై ఎలాంటి అనుమానాలకు తావులేదని స్పష్టమైంది. దీంతో పోలీసులు త్వరలోనే ఈ కేసును మూసివేయనున్నారు.నానా పటేకర్ అంత్యక్రియలు గురువారం పుణే జిల్లాలోని డోంజే గ్రామంలో ఉన్న ఆయన ఫామ్‌హౌస్‌లో ప్రభుత్వ లాంఛనాలతో జరిగాయి. పోలీసులు మూడు రౌండ్లు గాలిలో కాల్పులు జరిపి గౌరవ వందనం సమర్పించారు. ఈ అంతిమయాత్రకు సినీ పరిశ్రమ నుంచి జాకీ ష్రాఫ్, దర్శకులు అనిల్ శర్మ, అనీస్ బాజ్మీ, నిర్మాత ఫిరోజ్ నడియాడ్‌వాలా వంటి ప్రముఖులు హాజరై నివాళులు అర్పించారు. మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్, ఉప ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే కూడా ఆయన భౌతికకాయానికి నివాళులర్పించారు. తమ అభిమాన నటుడిని కడసారి చూసేందుకు భారీ సంఖ్యలో అభిమానులు తరలివచ్చారు.

ప్రభుత్వం భయపడుతోంది.. అందుకే సీఈసీపై పోరాటాన్ని తమపైకి మళ్లించుకుంది: సీజేపీ

సీఈసీకి వ్యతిరేక నిరసనను ప్రభుత్వం తమపైకి మళ్లించుకుంటోందని సీజేపీ ఆరోపణ

గత 72 గంటల్లో దేశంలో ఎమర్జెన్సీని మించిన అరాచకం చూశామన్న అశుతోష్ రంకా

మోదీ, అమిత్ షా ఆదేశాలతోనే ఎన్నికల సంఘం పనిచేస్తోందని విమర్శ

సీజేపీ వ్యవస్థాపకుడి కుటుంబ విషాదంలో ఢిల్లీ పోలీసుల తీరు అమానుషమని వ్యాఖ్య

న్యూఢిల్లీ,అక్టోబర్11(సామాన్యుడి అస్త్రం)

తమ పోరాటానికి మద్దతిచ్చిన నలుగురు మాజీ ముఖ్యమంత్రులకు కృతజ్ఞతలు ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్‌కు వ్యతిరేకంగా తాము చేస్తున్న శాంతియుత నిరసనలను చూసి కేంద్ర ప్రభుత్వం భయపడుతోందని, అందుకే ఈ పోరాటాన్ని మోదీ, అమిత్ షాలకు వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటంగా మార్చుకుందని కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) తీవ్రంగా ఆరోపించింది. ముందస్తు అరెస్టు కింద అదుపులోకి తీసుకున్న తర్వాత విడుదలైన కొన్ని గంటలకే, సీజేపీ సహ కన్వీనర్ అశుతోష్ రంకా ఆదివారం మీడియా సమావేశంలో మాట్లాడారు.ఈ సందర్భంగా అశుతోష్ రంకా మాట్లాడుతూ, “గత 72 గంటల్లో దేశం తీవ్రమైన అరాచక పాలనను చూసింది. నిర్దేశిత ప్రాంతంలో శాంతియుతంగా నిరసన తెలియజేయాలనుకున్న వేలాది మందిని దేశవ్యాప్తంగా అదుపులోకి తీసుకున్నారు. నిన్న మమ్మల్ని విమానం నుంచి కిడ్నాప్ చేసినంత పని చేశారు. పరిస్థితి ఎంత దారుణంగా ఉందంటే, మేము మా తల్లిదండ్రుల నుంచి విన్న 1975 ఎమర్జెన్సీ కథలను కూడా ఈ 72 గంటల పరిణామాలు మించిపోయాయి” అని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ, హోంమంత్రి అమిత్ షా వల్లే ఈ దుస్థితి దాపురించిందని ఆయన ఆరోపించారు. “ఒక విషయం స్పష్టమైంది. ఎన్నికల సంఘం, సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌కు వ్యతిరేకంగా ప్రారంభమైన ఈ పోరాటాన్ని ప్రధాని మోదీ, అమిత్ షాలకు వ్యతిరేకంగా జరిగే పోరాటంగా మార్చారు” అని ఆయన పేర్కొన్నారు.

నిరసనలు ఆపొద్దు.. నేనున్నా..
యువతకు రాహుల్ గాంధీ పిలుపు

రాజ్యాంగాన్ని కాపాడేందుకు పోరాటం కొనసాగిస్తామని వెల్లడి

మోదీ, అమిత్ షా, భగవత్‌లను విలన్లుగా అభివర్ణించిన రాహుల్

అరెస్టులు చేసినా వెనక్కి తగ్గేది లేదని కేంద్రానికి సవాల్

ఢిల్లీలో నిరసనకారుల అరెస్టుల నేపథ్యంలో ఘాటు వ్యాఖ్యలు



న్యూఢిల్లీ,అక్టోబర్11(సామాన్యుడి అస్త్రం)

కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ కేంద్ర ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. యువత తమ నిరసనలను కొనసాగించాలని, వారికి ప్రతిపక్షం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. రాజ్యాంగంపై దాడి చేస్తున్న వారిని ఓడించి, దానిని కాపాడేందుకు తమ పోరాటం కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు. చెన్నైలో శనివారం జరిగిన “ఛాత్రోం కీ గూంజ్” విద్యార్థి కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.ప్రధాని నరేంద్ర మోదీ, ఆర్ఎస్ఎస్‌ను పిరికిపందలుగా అభివర్ణించిన రాహుల్.. దశాబ్ద కాలంగా వారితో పోరాడుతున్నందున వారి తీరు తనకు బాగా తెలుసన్నారు. హోంమంత్రి అమిత్ షా, ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్, చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేష్ కుమార్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్‌లను ఈ కథలో “విలన్లు” అంటూ ఘాటుగా విమర్శించారు. తమ పోరాటంతో వారికి అందుబాటులో ఉన్న అవకాశాలు తగ్గిపోతున్నాయని అన్నారు. “మేం మిమ్మల్ని చుట్టుముడుతున్నాం. వెనక్కి తగ్గే ప్రసక్తే లేదు” అని రాహుల్ గాంధీ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఎంతమంది పోలీసులను మోహరించినా, ప్రతిపక్ష నేతలను, యువతను అరెస్టు చేసినా తాము భయపడబోమని సవాల్ విసిరారు. ఈ మేరకు తన వ్యాఖ్యల వీడియోను ‘ఎక్స్’ఖాతాలో పంచుకున్నారు.చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేష్ కుమార్‌ను తొలగించాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద కాక్రోచ్ జనతా పార్టీ ఆధ్వర్యంలో తలపెట్టిన నిరసన నేపథ్యంలో రాహుల్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ ప్రదర్శనకు అనుమతి లేదని, 3,000 మందికి పైగా నిరసనకారులను అదుపులోకి తీసుకున్నామని ఢిల్లీ పోలీసులు తెలిపారు. అయితే, నిరసనకారులకు తన పార్టీ అండగా నిలుస్తుందని రాహుల్ స్పష్టం చేశారు.

ఢిల్లీలో సీజేపీ నేతల విడుదల..
కోర్టు విధించిన షరతు ఇదే!



ఈసీకి వ్యతిరేకంగా నిరసనలకు పిలుపునిచ్చిన సీజేపీ నేతలు షరతులపై విడుదల

ఏడాది పాటు శాంతియుతంగా ఉండాలని కోర్టు ఆదేశం

రూ.50,000 పూచీకత్తుతో కూడిన బెయిల్ బాండ్

నిరసనల నేపథ్యంలో ఢిల్లీలో 3000 మందికి పైగా నిర్బంధం

వారిలో మమత, కేజ్రీవాల్, పినరయి విజయన్ వంటి ప్రముఖులు

నిరసనకారులపై 20కి పైగా కేసులు నమోదు చేసిన ఢిల్లీ పోలీసులు

న్యూఢిల్లీ,అక్టోబర్11(సామాన్యుడి అస్త్రం)

భారత ఎన్నికల సంఘం (ఈసీఐ)కి వ్యతిరేకంగా నిరసనలకు సిద్ధమైన ‘కాక్రోచ్ జనతా పార్టీ’ (సీజేపీ) నేతలను ఢిల్లీ పోలీసులు విడుదల చేశారు. ఏడాది పాటు శాంతియుతంగా, మంచి ప్రవర్తనతో మెలగాలనే షరతుపై వారిని స్పెషల్ ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ కోర్టు విడుదల చేసినట్లు పోలీసులు తెలిపారు. రూ.50,000 పూచీకత్తుతో కూడిన బెయిల్ బాండ్‌పై వారిని విడుదల చేసినట్లు పేర్కొన్నారు.సీజేపీ నేతలు అభిజీత్ డిప్కే, సౌరవ్ దాస్, అశుతోష్ రంకాలకు కోర్టు షరతులతో కూడిన విడుదల మంజూరు చేసిందని ఆ పార్టీ న్యాయవిభాగం అధిపతి రత్న సింగ్ ధ్రువీకరించారు. శనివారం ఢిల్లీలోని ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో అడుగుపెట్టగానే, ముందస్తు జాగ్రత్త చర్యగా పోలీసులు వీరిని అదుపులోకి తీసుకున్నారు. అనంతరం వారిని ఈరోజు కోర్టులో హాజరుపరచగా, ఈ మేరకు ఆదేశాలు వెలువడ్డాయి.చీఫ్ ఎలక్షన్ కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ సీజేపీ, ప్రతిపక్షాలు శనివారం ఢిల్లీలో భారీ నిరసనకు పిలుపునిచ్చాయి. ఓటర్ల జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ూ×=)లో అవకతవకలు జరిగాయని వారు ఆరోపిస్తున్నారు. ఈ నిరసనకు అనుమతి నిరాకరించిన పోలీసులు, ఢిల్లీలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. జంతర్ మంతర్ వద్ద జులైలో జరిగిన నిరసన హింసాత్మకంగా మారిన నేపథ్యంలో ఈసారి ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఇంటర్నెట్ సేవలను పరిమితం చేసి, ట్రాఫిక్ ఆంక్షలు విధించారు.పోలీసుల హెచ్చరికలను కాదని నిరసనలకు ప్రయత్నించిన సుమారు 3000 మందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారిలో పశ్చిమ బెంగాల్ మాజీ సీఎం మమతా బెనర్జీ, ఢిల్లీ మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్, కేరళ మాజీ సీఎం పినరయి విజయన్ వంటి ప్రముఖ ప్రతిపక్ష నేతలు కూడా ఉన్నారు. నిర్బంధించిన వారిని ఛత్రసాల్ స్టేడియం, ఇతర పోలీస్ స్టేషన్లకు తరలించి, సాయంత్రానికి విడుదల చేశారు. ఈ ఘటనలకు సంబంధించి చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవడం, పోలీసుల విధులకు ఆటంకం కలిగించడం వంటి ఆరోపణలపై 20కి పైగా ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు.

సీజేపీ నిరసనలకు బంగ్లాదేశ్ ఎన్‌సీపీ మద్దతు..

భారత్ అంతర్గత వ్యవహారాల్లో బంగ్లాదేశ్ ఎన్‌సీపీ నేత నహీద్ ఇస్లాం జోక్యం

సీజేపీ నేతృత్వంలోని నిరసనలకు మద్దతు తెలుపుతూ ప్రకటన

గతంలో ఈశాన్య రాష్ట్రాలను ఆక్రమిస్తామన్న ఆ పార్టీ నేతలు

న్యూఢిల్లీ,అక్టోబర్11(సామాన్యుడి అస్త్రం)

భారత్ అంతర్గత వ్యవహారాల్లో బంగ్లాదేశ్‌కు చెందిన ఓ రాజకీయ నేత జోక్యం చేసుకోవడం వివాదాస్పదంగా మారింది. గతంలో భారత ఈశాన్య రాష్ట్రాలను ఆక్రమించుకుంటామని బెదిరింపులకు పాల్పడిన నేతలున్న నేషనల్ సిటిజన్ పార్టీ (ఎన్‌సీపీ) కన్వీనర్ నహీద్ ఇస్లాం, తాజాగా భారత్‌లోని కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) నేతృత్వంలోని నిరసనలకు మద్దతు ప్రకటించారు.



శనివారం ఢాకా నుంచి ఆయన ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు.భారత్‌లో “ఎన్నికల జవాబుదారీతనం” కోరుతూ జరుగుతున్న నిరసనలకు తమ సంఘీభావం ఉంటుందని నహీద్ ఇస్లాం తన ప్రకటనలో పేర్కొన్నారు. “మైనారిటీలు భయంతో జీవిస్తున్న ఏ సమాజమూ నిజమైన ప్రజాస్వామ్యం కాదు” అని ఆయన వ్యాఖ్యానించారు. అయితే, బంగ్లాదేశ్‌లో హిందూ మైనారిటీలపై పదేపదే దాడులు జరుగుతున్న నేపథ్యంలో ఆయన చేసిన ఈ వ్యాఖ్యలపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.2024 ఆగస్టులో షేక్ హసీనా ప్రభుత్వం కూలిపోవడానికి కారణమైన హింసాత్మక ఆందోళనల్లో నహీద్ పార్టీ నేతలు కీలక పాత్ర పోషించారు. వారి పార్టీ రాడికల్ ఇస్లామిస్ట్ సంస్థ అయిన జమాత్-ఎ-ఇస్లామీతో పొత్తు పెట్టుకుంది. 2025 డిసెంబర్‌లో బంగ్లాదేశ్‌లోని మైమెన్‌సింగ్‌లో దీపు చంద్ర దాస్ అనే 27 ఏళ్ల హిందూ యువకుడిని మత దూషణ ఆరోపణలతో ఒక గుంపు నడిరోడ్డుపైకి లాక్కొచ్చి, చెట్టుకు కట్టేసి దారుణంగా కొట్టి చంపి, ఆ తర్వాత నిప్పంటించిందిగతంలో ఎన్‌సీపీ నేతలు పలుమార్లు భారత వ్యతిరేక వ్యాఖ్యలు చేశారు. ఆ పార్టీ నేత హస్నత్ అబ్దుల్లా, భారత్‌లోని ఏడు ఈశాన్య రాష్ట్రాలను (సెవెన్ సిస్టర్స్), సిలిగురి కారిడార్‌ను స్వాధీనం చేసుకుంటామని బెదిరించినట్లు యూత్ టిప్రా ఫెడరేషన్ (వైటీఎఫ్) అధ్యక్షుడు సూరజ్ దెబ్బర్మ గతంలో ఆరోపించారు. భారత వ్యతిరేక వ్యాఖ్యలను నిరసిస్తూ అగర్తలలోని బంగ్లాదేశ్ అసిస్టెంట్ హైకమిషన్ వద్ద నిరసనలు కూడా తెలిపారు.

విటమిన్ సి అధికంగా ఉంటే వృద్ధాప్యంలో మెదడు చురుగ్గా పనిచేస్తుంది.. అధ్యయనంలో వెల్లడి..

ఆరోగ్యకరమైన వృద్ధాప్యానికి సరైన ఆహారం కీలక పాత్ర పోషిస్తుందని నిపుణులు ఎప్పటి నుంచో చెబుతున్నారు. ముఖ్యంగా మెదడు ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో కొన్ని పోషకాలు ప్రత్యేక ప్రాధాన్యం కలిగి ఉంటాయి. రోగనిరోధక శక్తిని పెంచడం, చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరచడం, ఐరన్ శోషణకు సహాయపడటం వంటి ప్రయోజనాలతో ప్రసిద్ధి చెందిన విటమిన్ సి ఇప్పుడు మెదడు ఆరోగ్యానికి కూడా ఉపయోగకరమని తాజా పరిశోధన వెల్లడించింది. రక్తంలో విటమిన్ సి స్థాయిలు ఎక్కువగా ఉన్నవారిలో మెదడు నిర్మాణం మరింత ఆరోగ్యకరంగా ఉండే అవకాశాలు ఉన్నట్లు పరిశోధకులు గుర్తించారు. జపాన్‌లో నిర్వహించిన ఈ అధ్యయనంలో 64 సంవత్సరాల పైబడిన 2,044 మంది వృద్ధులపై పరిశోధనలు చేపట్టారు. పాల్గొన్న వారి రక్తంలో విటమిన్ సి స్థాయిలను కొలవడంతోపాటు అధిక నాణ్యత కలిగిన ఎంఆర్ఐ స్కాన్ల ద్వారా మెదడు నిర్మాణాన్ని పరిశీలించారు. వయస్సు, లింగం, రక్తపోటు, మధుమేహం, ధూమపానం, వ్యాయామం వంటి ఇతర అంశాల ప్రభావాన్ని కూడా పరిగణనలోకి తీసుకుని విశ్లేషణ చేపట్టారు

పెరిగిన గ్రే మ్యాటర్..

పరిశోధనలో రక్తంలో విటమిన్ సి స్థాయిలు ఎక్కువగా ఉన్నవారిలో గ్రే మ్యాటర్ పరిమాణం కూడా అధికంగా ఉన్నట్లు తేలింది. గ్రే మ్యాటర్ అంటే జ్ఞాపకశక్తి, సమాచార ప్రాసెసింగ్, నిర్ణయాలు తీసుకోవడం వంటి కీలక మెదడు కార్యకలాపాలను నిర్వహించే భాగం. విటమిన్ సి స్థాయిలు తక్కువగా ఉన్నవారిలో ఈ భాగం పరిమాణం తగ్గినట్లు గుర్తించారు. అలాగే మెదడులోని డిఫాల్ట్ మోడ్ నెట్‌వర్క్ (డీఎంఎన్) అనే కీలక నాడీ వ్యవస్థతో విటమిన్ సి కి సంబంధం ఉన్నట్లు పరిశోధకులు గుర్తించారు. విశ్రాంతి తీసుకుంటున్నప్పుడు, గత జ్ఞాపకాలను గుర్తు చేసుకునేటప్పుడు లేదా ఆలోచనల్లో మునిగిపోయినప్పుడు ఈ నెట్‌వర్క్ చురుకుగా పనిచేస్తుంది. అల్జీమర్స్ వంటి వ్యాధుల ప్రారంభ దశల్లో ఈ నెట్‌వర్క్ బలహీనపడటం సాధారణం. అయితే విటమిన్ సి స్థాయిలు ఎక్కువగా ఉన్నవారిలో ఈ నెట్‌వర్క్‌లోని అనుసంధానాలు మరింత బలంగా ఉన్నట్లు ఎంఆర్ఐ స్కాన్లు చూపించాయి.

మెదడు ఆరోగ్యానికి మేలు..

రక్తపోటు, మధుమేహం, ధూమపానం లేదా శారీరక వ్యాయామం లేకపోవడం వంటి ప్రమాదకర అంశాలు ఉన్నప్పటికీ, విటమిన్ సి స్థాయిలు ఎక్కువగా ఉండటం మెదడు ఆరోగ్యానికి స్వతంత్రంగా ప్రయోజనం చేకూర్చినట్లు అధ్యయనం వెల్లడించింది. అంటే ఇతర ఆరోగ్య సమస్యలు ఉన్నా, తగిన స్థాయిలో విటమిన్ సి ఉండటం మెదడు నిర్మాణాన్ని సంరక్షించడంలో సహాయపడుతుందని పరిశోధకులు సూచిస్తున్నారు. విటమిన్ సి ప్రభావం పరిమిత స్థాయిలో ఉన్నప్పటికీ, మెదడు క్షీణతను తగ్గించడంలో దీని పాత్ర రక్తపోటు, రక్తంలో అధిక చక్కెర స్థాయిలు కలిగించే ప్రతికూల ప్రభావాలకు సమానంగా ఉంటుంది.

ఇతర అంశాలు కూడా కీలకమే..

అయితే మెదడు ఆరోగ్యం కేవలం ఒకే పోషకంపై ఆధారపడదని, నాణ్యమైన నిద్ర, క్రమమైన వ్యాయామం, ధూమపానం నివారణ, సమతుల్య ఆహారం వంటి జీవనశైలి అంశాలు కూడా సమానంగా ముఖ్యమని నిపుణులు చెబుతున్నారు. విటమిన్ సి ఒక శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్. ఇది మెదడు కణాలను ఆక్సిడేటివ్ నష్టాల నుంచి రక్షించడంలో సహాయపడుతుంది. నారింజ, నిమ్మకాయలు, జామపండ్లు, కివీ, స్ట్రాబెర్రీలు, క్యాప్సికం, బ్రోకోలీ వంటి ఆహార పదార్థాల్లో ఇది సమృద్ధిగా లభిస్తుంది. అందువల్ల రోజువారీ ఆహారంలో వీటిని చేర్చుకోవడం ద్వారా వయస్సు పెరిగే కొద్దీ మెదడు ఆరోగ్యాన్ని కాపాడుకునే అవకాశాలు మెరుగుపడతాయని పరిశోధన సూచిస్తోంది. రోజువారీ ఆహారపు అలవాట్లు మెదడు ఆరోగ్యంపై దీర్ఘకాలిక ప్రభావం చూపుతాయని ఈ అధ్యయనం మరోసారి స్పష్టం చేసింది. ముఖ్యంగా విటమిన్ సి సమృద్ధిగా ఉన్న ఆహారాన్ని క్రమం తప్పకుండా తీసుకోవడం ద్వారా వృద్ధాప్యంలో కూడా మెదడు పనితీరును మెరుగ్గా సంరక్షించుకునే అవకాశం ఉంటుందని పరిశోధకులు పేర్కొంటున్నారు.



ప్రోటీన్లు ఉండే ఆహారాలను రోజూ తింటే ఎన్నో లాభాలు.. ఏయే ఆహారాలు మేలు చేస్తాయంటే..

బరువు తగ్గాలనుకునే వారికి అధిక ప్రోటీన్ ఆహారం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అనేక అధ్యయనాలు సూచిస్తున్నాయి. ప్రోటీన్ అధికంగా ఉండే ఆహారం ఆకలిని తగ్గించడమే కాకుండా ఎక్కువసేపు కడుపు నిండిన భావనను కలిగిస్తుంది. అంతేకాకుండా శరీరం రోజులో ఖర్చు చేసే కేలరీల సంఖ్యను పెంచడంలోనూ సహాయపడుతుంది. దీని వల్ల శరీరంలోని కొవ్వు తగ్గి కండరాల దృఢత్వం పెరుగుతుంది. ముఖ్యంగా దీర్ఘకాలం పాటు అధిక ప్రోటీన్ ఆహారాన్ని కొనసాగించే వారిలో తిరిగి బరువు పెరిగే అవకాశాలు తక్కువగా ఉంటాయని పరిశోధనలు చెబుతున్నాయి. వే ప్రోటీన్ బరువు తగ్గడంలో ప్రముఖ పాత్ర పోషించే ప్రోటీన్లలో ఒకటి. పాల నుంచి లభించే ఈ ప్రోటీన్ త్వరగా కడుపు నిండిన భావనను కలిగిస్తుంది. ఇతర ప్రోటీన్ మూలాలతో పోలిస్తే ఆకలిని సమర్థంగా నియంత్రిస్తుందని కొన్ని అధ్యయనాలు సూచిస్తున్నాయి. అలాగే శరీర నిర్మాణాన్ని మెరుగుపరచడంలోనూ ఇది సహాయపడుతుంది

బరువు తగ్గడంలో..

ప్రోటీన్ అధికంగా ఉండే ఆహారాలు కూడా బరువు తగ్గడంలో కీలక పాత్ర పోషిస్తాయి. గుడ్లు, చికెన్, చేపలు, పాలు, పనీర్, చీజ్, పప్పుధాన్యాలు, క్వినోవా, నట్స్ వంటి ఆహారాలు ఎక్కువసేపు ఆకలి వేయకుండా చేసి రోజంతా అనవసరంగా తినాలనే కోరికను తగ్గిస్తాయి. సోయా ప్రోటీన్ కూడా బరువు నియంత్రణలో సహాయపడే మొక్కల ఆధారిత ప్రోటీన్‌గా గుర్తింపు పొందింది. సోయాబీన్స్ నుంచి తయారయ్యే ఈ ప్రోటీన్‌లో శరీరానికి అవసరమైన ముఖ్యమైన అమైనో ఆమ్లాలు ఉంటాయి. అయితే బరువు తగ్గడంలో దీని ప్రభావాన్ని పూర్తిగా నిర్ధారించే బలమైన శాస్త్రీయ ఆధారాలు ఇంకా పరిమితంగానే ఉన్నాయి. కేసిన్ ప్రోటీన్ కూడా పాల నుంచే లభించే మరో ముఖ్యమైన ప్రోటీన్. ఇది నెమ్మదిగా జీర్ణమవడం వల్ల ఎక్కువసేపు కడుపు నిండిన భావన కలుగుతుంది. అందువల్ల తరచూ ఆకలి వేయకుండా ఉండటంతో బరువు తగ్గడంలో సహాయపడుతుంది.

మధుమేహం నియంత్రణకు 'ప్లేట్' ఫార్ములా..

'షుగర్ ఫ్రీ' కంటే సమతుల్య ఆహారం, సరైన పరిమాణం ముఖ్యం

ప్లేటులో సగం కూరగాయలతో నింపడం

డయాబెటిస్ నియంత్రణకు కీలకం

ప్యాకేజ్డ్ జ్యూస్‌లు, తీపి పదార్థాలకు దూరంగా ఉండాలని నిపుణుల హెచ్చరిక

సరైన ఆహారంతో పాటు వ్యాయామం, బరువు నియంత్రణ చాలా అవసరం

వ్యక్తిగత డైట్ కోసం వైద్యులను సంప్రదించడం తప్పనిసరి





మధుమేహం (డయాబెటిస్) నేటి ఆధునిక జీవనశైలిలో సర్వసాధారణమైన ఆరోగ్య సమస్యగా మారింది. అయితే, కేవలం మందులు వాడటంతోనే దీనిని నియంత్రించలేమని, సరైన ఆహార నియమాలు, క్రమబద్ధమైన జీవనశైలితోనే దీనిని అదుపులో ఉంచుకోగలమని ఆరోగ్య నిపుణులు స్పష్టం చేస్తున్నారు. ముఖ్యంగా, మార్కెట్లో లభించే "షుగర్ ఫ్రీ" ఉత్పత్తుల మాయలో పడకుండా, ఏం తింటున్నాం, ఎంత పరిమాణంలో తింటున్నామనే దానిపై దృష్టి పెట్టడం అత్యంత కీలకమని సూచిస్తున్నారు.

డయాబెటిస్ నియంత్రణకు సులభమైన ప్లేట్ విధానం

మధుమేహులు తమ భోజనాన్ని ఎలా విభజించుకోవాలో నిపుణులు ఒక సులభమైన "ప్లేట్ విధానం" సూచిస్తున్నారు. దీని ప్రకారం, మనం తినే ప్లేటులో సగం (50%) కూరగాయలు, ఆకుకూరలతో నింపాలి. వీటిలో ఫైబర్ అధికంగా ఉండటం వల్ల రక్తంలో గ్లూకోజ్ స్థాయిలు నెమ్మదిగా పెరుగుతాయి. మిగిలిన సగంలో, పావు వంతు (25%) ప్రోటీన్లు ఉండేలా చూసుకోవాలి. పప్పులు, శనగలు, గుడ్లు, చేపలు, పెరుగు వంటివి ప్రోటీన్లకు మంచి వనరులు. ఇక చివరి పావు వంతు (25%) మాత్రమే అన్నం, చపాతీ, మిల్లెట్స్, ఓట్స్ వంటి కార్బోహైడ్రేట్లతో నింపాలి. ఈ పద్ధతి పాటించడం వల్ల శరీరానికి అవసరమైన పోషకాలు అందుతూనే, బ్లడ్ షుగర్ లెవల్స్ నియంత్రణలో ఉంటాయి.

ఏవి తినాలి? వేటికి దూరంగా ఉండాలి?

పండ్ల రసాలకు బదులుగా నేరుగా పండును తినడం మంచిది. బాదం, వాల్‌నట్స్ వంటి నట్స్ పరిమితంగా తీసుకోవాలి. అయితే, కొన్ని ఆహార పదార్థాలకు పూర్తిగా దూరంగా ఉండటం శ్రేయస్కరం. ముఖ్యంగా చక్కెర కలిపిన శీతల పానీయాలు, ప్యాకేజ్డ్ ఫ్రూట్ జ్యూస్‌లు, మైదాతో చేసిన కేకులు, పేస్ట్రీలు, మిఠాయిలు, నూనెలో బాగా వేయించిన పదార్థాలను మానేయాలి. తెల్ల అన్నం వంటి శుద్ధి చేసిన పిండి పదార్థాలను వీలైనంత తగ్గించుకోవాలి.

'షుగర్ ఫ్రీ' లేబుల్ ఓ భ్రమే!

"షుగర్ ఫ్రీ" అని లేబుల్ ఉన్న ప్రతి ఉత్పత్తి ఆరోగ్యకరమైనది కాదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఆ ఉత్పత్తులలో చక్కెర బదులుగా ఇతర రకాల కార్బోహైడ్రేట్లు, కేలరీలు అధికంగా ఉండే అవకాశం ఉంది. అవి కూడా రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను ప్రభావితం చేస్తాయి. కాబట్టి, ఏదైనా కొనే ముందు దాని న్యూట్రిషన్ లేబుల్‌ను క్షుణ్ణంగా పరిశీలించడం చాలా ముఖ్యం.మధుమేహం ఉన్నవారు ఆహారాన్ని పూర్తిగా మానేయడం పరిష్కారం కాదు. సరైన ఆహారాన్ని, సరైన పరిమాణంలో, సరైన సమయానికి తీసుకోవడం, రోజూ తగినంత నీరు తాగడం, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం, బరువును అదుపులో ఉంచుకోవడం వంటివి జీవనశైలిలో భాగం చేసుకోవాలి. ముఖ్యంగా, వైద్యుల సలహా లేకుండా మందులను ఆపడం లేదా మోతాదును మార్చడం చేయకూడదు. మీ ఆరోగ్య పరిస్థితికి అనుగుణమైన వ్యక్తిగత ఆహార ప్రణాళిక కోసం వైద్యుడిని లేదా రిజిస్టర్డ్ డైటీషియన్‌ను సంప్రదించడం ఉత్తమ మార్గం.

ఎముకలు శరీరానికి మద్దతు ఇచ్చే నిర్మాణాలు మాత్రమే కాదు, ఈ పనులను కూడా చేస్తాయి..!



ఇప్పటి వరకు ఎముకలను కేవలం శరీరానికి మద్దతు ఇచ్చే గట్టి నిర్మాణాలుగా మాత్రమే భావించేవారు. అయితే తాజా పరిశోధనలు ఎముకలు నిరంతరం మార్పులకు లోనయ్యే, శరీరంలోని అనేక వ్యవస్థలతో అనుసంధానమై పనిచేసే సజీవ కణజాలమని వెల్లడిస్తున్నాయి. అవి కేవలం శరీరానికి ఆకారం ఇవ్వడమే కాకుండా, ఖనిజాల సమతుల్యత, రక్తకణాల ఉత్పత్తి, శక్తి వినియోగం వంటి కీలక ప్రక్రియల్లో కూడా పాత్ర పోషిస్తాయి. ప్రతి సంవత్సరం ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మంది ఎముక విరుగుడు సమస్యలకు చికిత్స పొందుతున్నారు. ఎముక విరగడం కొన్ని క్షణాల్లో జరిగిపోయినా, వాటిని బలంగా ఉంచే ప్రక్రియలు జీవితాంతం నిరంతరంగా కొనసాగుతుంటాయి. ఎముకల ఉపరితలం గట్టిగా కనిపించినప్పటికీ, వాటి లోపల పాత కణజాలం తొలగిపోవడం, కొత్త కణజాలం ఏర్పడటం, నిర్మాణం పునరుద్ధరణ జరగడం వంటి చర్యలు ఎప్పుడూ సాగుతూనే ఉంటాయి. శాస్త్రవేత్తలు చాలా కాలంగా ఎముకలు శరీరానికి మద్దతు ఇవ్వడం, ఖనిజాలను నిల్వ చేయడం, అవసరానికి అనుగుణంగా పునర్నిర్మాణం చెందడం వంటి పనులు చేస్తాయని తెలుసుకున్నారు. ఈ పునర్నిర్మాణ ప్రక్రియ వల్లే ఎముకలు తమ బలాన్ని నిలుపుకుంటూ, కాలక్రమేణా శరీర అవసరాలకు అనుగుణంగా మారగలుగుతాయి.

ఖనిజాల సమతుల్యతకు..

ఎముకల ఆరోగ్యాన్ని కాపాడడంలో వివిధ రకాల కణాలు కలిసి పనిచేస్తాయి. కొన్ని కణాలు పాత లేదా దెబ్బతిన్న ఎముక భాగాలను తొలగిస్తే, మరికొన్ని కొత్త ఎముకను నిర్మిస్తాయి. మరో రకమైన కణాలు శారీరక ఒత్తిడిని గుర్తించి, ఎముక ఎలా స్పందించాలో సమన్వయం చేస్తాయి. ఈ సమిష్టి చర్య వల్లే ఎముకలు బలంగా ఉంటాయి. గత రెండు దశాబ్దాల్లో జరిగిన పరిశోధనలు ఎముకలపై ఉన్న అవగాహనను మరింత విస్తరించాయి. ఎముకలు కేవలం శరీర నిర్మాణానికి ఆధారంగా ఉండటమే కాకుండా, శరీరంలోని ఖనిజాల సమతుల్యతను నియంత్రించడంలో, రక్తకణాల ఉత్పత్తికి సహకరించడంలో, ఇతర అవయవాలతో సమాచార మార్పిడిలో కూడా భాగస్వామ్యమవుతున్నాయని శాస్త్రవేత్తలు గుర్తించారు. ఎముకలు శరీరానికి అవసరమైన కొన్ని సంకేత అణువులను కూడా ఉత్పత్తి చేస్తాయి. ఇవి శక్తి వినియోగం, ఖనిజాల సమతుల్యత వంటి ప్రక్రియలపై ప్రభావం చూపుతాయని అధ్యయనాలు సూచిస్తున్నాయి.

ఈ పనులతో ఎముకల దృఢత్వం..

జీవితంలోని ప్రతి దశలో ఎముకల నిర్మాణం, క్షీణత మధ్య సమతుల్యత మారుతూ ఉంటుంది. బాల్యం, యవ్వనంలో కొత్త ఎముక నిర్మాణం వేగంగా జరుగుతుంది. దీంతో ఎముకలు పరిమాణం, సాంద్రతలో పెరుగుతాయి. యవ్వన దశలో గరిష్ఠ ఎముక దృఢత్వం చేరుకున్న తర్వాత, వయస్సు పెరుగుతున్న కొద్దీ పాత ఎముక తొలగింపు కొత్త నిర్మాణం కంటే ఎక్కువగా మారుతుంది. ఈ మార్పు వల్ల వృద్ధాప్యంలో బోలు ఎముకల వ్యాధి, విరుగుడు ప్రమాదం పెరుగుతాయి. శారీరక చలనం ఎముకల ఆరోగ్యంపై ప్రత్యక్ష ప్రభావం చూపుతుంది. నడక, పరుగు, బరువులు ఎత్తడం వంటి కార్యకలాపాలు ఎముకలపై ఒత్తిడిని కలిగిస్తాయి. దీనికి ప్రతిస్పందనగా ఎముకలు మరింత బలంగా మారతాయి. అందుకే బరువు మోయించే వ్యాయామాలు, రెసిస్టెన్స్ ట్రైనింగ్ వంటి కార్యకలాపాలు ఎముకల దృఢత్వానికి ఎంతో ఉపయోగకరంగా భావిస్తారు. అదే సమయంలో దీర్ఘకాలం కదలికలు లేకపోవడం, అనారోగ్యం కారణంగా మంచానికే పరిమితమవడం లేదా నిష్క్రియాత్మక జీవనశైలి ఎముకల క్షీణతకు దారితీస్తుంది. అంతరిక్షంలో గురుత్వాకర్షణ తక్కువగా ఉండటం వల్ల వ్యోమగాముల్లో కూడా ఎముక సాంద్రత తగ్గినట్లు పరిశోధనలు వెల్లడించాయి.

బోన్ మ్యారో కీలకం..

ఎముకల నిర్మాణం, క్షీణత ప్రక్రియలను హార్మోన్లు కూడా ప్రభావితం చేస్తాయి. నాడీ సంకేతాలు, కండరాల సంకోచం వంటి అనేక శరీర విధులకు కాల్షియం, ఫాస్ఫేట్ కీలకం. ఎముకలు ఈ ఖనిజాల ప్రధాన నిల్వ కేంద్రాలుగా పనిచేస్తాయి. అవసరమైనప్పుడు వాటిని రక్తంలోకి విడుదల చేసి, మళ్లీ నిల్వ చేసుకునే ప్రక్రియను వివిధ హార్మోన్లు నియంత్రిస్తాయి. మహిళల్లో మెనోపాజ్ తర్వాత ఈస్ట్రోజెన్ హార్మోన్ స్థాయిలు తగ్గడంతో ఎముక సాంద్రత కూడా తగ్గుతుంది. దీంతో బోలు ఎముకల వ్యాధి ప్రమాదం పెరుగుతుంది. ఎముకలలోని బోన్ మ్యారో శరీరంలోని రక్తకణాల తయారీ కేంద్రంగా పనిచేస్తుంది. ఇక్కడే ఆక్సిజన్‌ను మోసుకెళ్లే ఎర్ర రక్తకణాలు, ఇన్ఫెక్షన్లను ఎదుర్కొనే తెల్ల రక్తకణాలు, రక్తం గడ్డకట్టడానికి అవసరమైన ప్లేట్‌లెట్లు ఉత్పత్తి అవుతాయి. ఇన్ఫెక్షన్, రక్తనష్టం లేదా వాపు వంటి పరిస్థితుల్లో బోన్ మ్యారో తన ఉత్పత్తి రేటును మార్చుకుంటుంది. పరిశోధకులు ఎముకలు ఇతర అవయవాల నుంచి సంకేతాలు స్వీకరించడమే కాకుండా, అవి కూడా సంకేతాలను పంపిస్తాయని గుర్తించారు. ఎముకల నుంచి ఉత్పత్తి అయ్యే కొన్ని ప్రోటీన్లు శక్తి వినియోగం, జీవక్రియల నియంత్రణలో పాత్ర పోషిస్తాయని అధ్యయనాలు సూచిస్తున్నాయి. ఎముకలు సజీవ కణజాలం కావడంతో గాయాల తర్వాత స్వయంగా మరమ్మత్తు చేసుకునే సామర్థ్యాన్ని కలిగి ఉంటాయి. ఎముక విరిగినప్పుడు మొదట వాపు, ఆపై కొత్త కణజాలం ఏర్పడటం, చివరికి పునర్నిర్మాణం జరగడం వంటి దశల ద్వారా మళ్లీ బలాన్ని పొందుతుంది. అయితే ఈ ప్రక్రియకు సరిపడా రక్తప్రసరణ, పోషకాహారం, శారీరక ఆరోగ్యం అవసరం.

ఈ పనులతో ప్రతికూల ప్రభావం..

పోషకాహార లోపం, శారీరక చలనం తగ్గడం, జీవక్రియలకు సంబంధించిన ఎముక వ్యాధులు వంటి పరిస్థితులు ఎముకల పునర్నిర్మాణ ప్రక్రియను దెబ్బతీసి వాటిని బలహీనపరుస్తాయి. ధూమపానం, అధిక మద్యపానం, కొన్ని మందులను దీర్ఘకాలం వాడటం కూడా ఎముకల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపుతాయి. కాల్షియం ఎముకల నిర్మాణానికి ప్రధాన ఆధారం కాగా, విటమిన్ డి శరీరం కాల్షియాన్ని సమర్థంగా గ్రహించేందుకు సహాయపడుతుంది. ఈ రెండు పోషకాలు తగినంతగా లభించకపోతే ఎముకల బలం, నిర్మాణం దెబ్బతినే ప్రమాదం ఉంటుంది. ప్రస్తుతం శాస్త్రవేత్తలు ఎముకల సాంద్రతపై మాత్రమే కాకుండా, వాటి నాణ్యత, పునర్నిర్మాణ వేగం, ఇతర అవయవాలతో పరస్పర సంబంధాలపై కూడా దృష్టి సారిస్తున్నారు. ఈ కొత్త అవగాహన బోలు ఎముకల వ్యాధి, వయస్సుతో వచ్చే ఎముకల క్షీణత వంటి సమస్యలను మరింత సమర్థంగా అర్థం చేసుకోవడంలో సహాయపడుతోంది. బలమైన ఎముకలు కేవలం విరుగుడు ప్రమాదాన్ని తగ్గించడానికే కాదు. అవి శరీర కదలికలు, ఖనిజాల సమతుల్యత, రక్తకణాల ఉత్పత్తి, ఇతర అవయవాలతో సమన్వయం వంటి అనేక కీలక విధులను నిర్వహించే సజీవ వ్యవస్థగా జీవితాంతం ఆరోగ్యానికి తోడ్పడుతాయి.

మహిళలపై సమంత ఓపెన్ కామెంట్స్

మహిళలు తమ ఆరోగ్యం, శారీరక మార్పులు, వ్యక్తిగత సమస్యల గురించి గతంతో పోలిస్తే ఇప్పుడు మరింత ధైర్యంగా మాట్లాడుతున్నారని హీరోయిన్ సమంత() పేర్కొన్నారు. ఆరోగ్యానికి సంబంధించిన అంశాలను దాచిపెట్టకుండా చర్చించడం, సమస్యలకు సరైన పరిష్కారాలను వెతకడం మంచి పరిణామమని ఆమె అభిప్రాయపడ్డారు. నగరంలో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఆమె.. మహిళల ఆరోగ్యంపై సమాజంలో పెరుగుతున్న అవగాహన గురించి మాట్లాడారు.మహిళలు ఇప్పుడు విషయంలో మరింత చైతన్యవంతంగా మారుతున్నారని సమంత అన్నారు. హార్మోన్ల మార్పులు, గర్భధారణ, మానసిక ఆరోగ్యం, నిద్ర, ఆహారం, ఒత్తిడి వంటి అంశాలతో పాటు వ్యక్తిగత ఆరోగ్య సమస్యలపైనా తమ అభిప్రాయాలను వెల్లడిస్తున్నారని పేర్కొన్నారు. గతంలో రుతుక్రమం () వంటి అంశాల గురించి బహిరంగంగా మాట్లాడేందుకు చాలామంది మహిళలు సంకోచించేవారని ఆమె గుర్తుచేశారు. ఇప్పుడు ఆ పరిస్థితి మారుతోందని, సమస్యలను తమలోనే దాచుకోకుండా వాటిపై చర్చిస్తూ ఆరోగ్యకరమైన మార్గాలను అన్వేషిస్తున్నారని వివరించారు.



ఈ బాలీవుడ్ భామే.. ఆ 'రుక్మిణి'?!



టాలీవుడ్ హీరో నితిన్ సరసన ఓ క్రేజీ బాలీవుడ్ భామ జోడీ కట్టబోతున్నట్టు ఫిల్మ్‌నగర్ సమాచారం. నేచురల్ స్టార్ నాని సమర్పణలో, 'దండోరా' ఫేమ్ మురళీకాంత్ దేవసోత్ దర్శకత్వంలో(తెరకెక్కుతున్న లేటెస్ట్ క్రేజీ ప్రాజెక్ట్ 'అలియాస్ రుక్మిణి'. యూనిమస్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై దీప్తి గంటా నిర్మిస్తున్న ఈ సినిమాకు సంబంధించి ప్రస్తుతం ఒక ఆసక్తికరమైన వార్త నెట్టింట హల్‌చల్ చేస్తోంది.ఈ చిత్రంలో టైటిల్ రోల్ అయిన 'రుక్మిణి'పాత్రను ఎవరు పోషిస్తున్నారనే సస్పెన్స్‌కు త్వరలోనే తెరపడనుంది. చిత్రబృందం ఈ రుక్మిణి క్యారెక్టర్‌ను ఎంతో వినూత్నంగా డిజైన్ చేసిందట. ఒక బోల్డ్ రొమాంటిక్ నవలా రచయిత్రి చుట్టూ తిరిగే కథ కావడంతో ఈ పాత్రపై భారీ అంచనాలున్నాయి. అక్టోబర్ 13న ఈ హీరోయిన్ ఎవరనే విషయాన్ని మేకర్స్ అధికారికంగా ప్రకటించనున్నారు.ఇదిలావుంటే, ఆ రుక్మిణి ఎవరో కాదు.. ఈమే అంటూ సోషల్‌మీడియాలో ఓ బాలీవుడ్ యువ కథానాయకి పేరు వైరల్ అవుతోంది. ఆ ముద్దుగుమ్మ ఎవరో కాదు.. బాలీవుడ్ స్టార్ ప్రొడ్యూసర్ సాజిద్ నడియాడ్‌వాలా మేనకోడలు ఆఫియా సయ్యద్. ఇటీవల హిందీ 'ప్రేమలు' రీమేక్ (ప్రేమ్ కీటాను)తో వెండితెరకు పరిచయమైన యంగ్ బ్యూటీ ఆఫియా..

గాయనిగా మారిన ఊర్వశి రౌతేలా



బాలీవుడ్ నటి ఊర్వశి రౌతేలా తనలోని మరో కొత్త ప్రతిభను బయటపెట్టారు. నటిగా ప్రేక్షకులను ఆకట్టుకున్న ఆమె, ఇప్పుడు గాయనిగా కొత్త అవతారం ఎత్తారు. 'హార్ట్ కంట్రోలర్' పేరుతో ఎలక్ట్రానిక్ డ్యాన్స్ మ్యూజిక్ (ఈడీఎం) ట్రాక్‌తో సంగీత ప్రపంచంలోకి అడుగుపెట్టారు. విశేషమేమిటంటే, ఈ పాటకు ఆమె స్వయంగా గాత్రం అందించడమే కాకుండా, సాహిత్యం కూడా సమకూర్చారు.ఈ సందర్భంగా ఊర్వశి తన సంగీత ప్రయాణం గురించి మాట్లాడుతూ ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. "ఎలక్ట్రానిక్ డ్యాన్స్ మ్యూజిక్ అంటే నాకు ఎప్పటినుంచో ఆసక్తి ఉంది. ఒక నటిగా నా ఇమేజ్‌కు అదనంగా కాకుండా, ఈ సంగీతంలోనే ఒక గాయనిగా, రచయిత్రిగా నన్ను నేను చూసుకోవాలనుకున్నాను.

రవితేజ తులాభారం ప్రారంభం



మాస్ మహారాజా రవితేజ, దర్శకుడు వివేక్ ఆత్రేయ(క్రేజీ కాంబినేషన్‌లో ఆర్టీ78 తెరపైకి వస్తోంది. బ్రిడ్జ్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై() లక్ష్మణ్, శ్రీనిరావు ఈ చిత్రాన్ని నిర్మిస్తునారు. ఈ సినిమా టైటిల్‌ను వెల్లడించేందుకు మేకర్స్ రూపొందించిన 'ది టైటిల్ డాక్యుమెంటరీ' వీడియోను మై హోమ్ రామ్ విడుదల చేశారు.'తులాభారం' టైటిల్‌ను ఎంపిక చేసే ప్రక్రియ వెనుక జరిగిన సరదా, వినోదభరితమై సంభాషణలను ఈ వీడియో ద్వారా చూపించారు. జడేజాగా అనిల్ కరెళ్ల, రాబిన్‌గా రవి ఆంటోనీ, సౌండ్‌గా అనస్వర రాజన్, దేవరాజ్‌గా తరుణ్ భాస్కర్, శివాజీ రావుగా జేడీ చక్రవర్తి, కృష్ణవేణిగా ప్రియాంక మోహన్ కనిపించనున్నారు. మూవీ యూనిట్ ఆదివారం సినిమా పూజా కార్యక్రమాలను నిర్వహించింది. ముహూర్తం సందర్భంగా వీవీ వినాయక్ మూవీటీమ్‌కు స్క్రిప్టును అందజేశారు. చందు కెమెరా స్విచ్ ఆన్ చేయగా, శ్రీ విష్ణు క్లాప్ కొట్టారు.

స్టైలిష్ టచ్..అభిమానుల చూపంతా ఆమెపైనే!



ఎక్కడ అడుగుపెట్టినా తనదైన స్టైల్ (ఎఆశ్రీవ)తో ఆకట్టుకోవడం రష్మిక మందన్న ప్రత్యేకత! తాజాగా ముంబైలో జరిగిన 'స్వదేశ్ ఎట్ ఈరోస్' (ఘ్ఘునవంష్ఠ ఘ్ జుతీశీం) వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొని మరోసారి వార్తల్లో నిలిచారు ఈ బ్యూటీ. శనివారం రాత్రి జరిగిన ఈ ప్రత్యేక కార్యక్రమంలో రష్మిక పాల్గొనడం అభిమానుల్లో ఆసక్తిని ెపంచింది. రిలయన్స్ ఫౌండేషన్ప్రారంభించిన విలాసవంతమైన భారతీయ హస్తకళల స్టోర్ 'స్వదేశ్ ఎట్ ఈరోస్' తొలి వార్షికోత్సవం సందర్భంగా ఈ వేడుకలను నిర్వహించారు. భారతీయ సంప్రదాయ కళలు , అద్భుతమైన హస్తకళలకు (వేదికగా నిలుస్తున్న ఈ స్టోర్ వేడుకల్లో రష్మిక ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.

స్టార్ ఎంట్రీతో అభిమానుల్లో ఆసక్తి!

తన నటనతోనే కాదు.. అందం, స్టైల్, ఉత్సాహభరితమైన వ్యక్తిత్వంతోనూ అభిమానులను ఆకట్టుకునే రష్మిక ఈ కార్యక్రమంలో పాల్గొనడంతో ఈవెంట్‌పై (జుజవత్) మరింత ఆసక్తి నెలకొంది. భారతీయ సంప్రదాయ కళలకు ప్రాధాన్యమిచ్చే వేదికపై ఈ స్టార్ హీరోయిన్ సందడి చేయడం విశేషంగా మారింది.సినిమాలతో బిజీగా ఉంటూనే ప్రత్యేక కార్యక్రమాల్లోనూ పాల్గొంటున్న రష్మిక.. మరోసారి సినీ అభిమానుల దృష్టిని ఆకర్షించారు. దీంతో 'స్వదేశ్ ఎట్ ఈరోస్' వార్షికోత్సవ వేడుకలు సినీ, ఫ్యాషన్ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి.

తప్పులు చేస్తూ ముందుకు వెళ్లగలిగే వేదిక ఇదొక్కటే!



తెలుగు ప్రేక్షకులకు 'జెంటిల్‌మెన్', 'నిన్ను కోరి', 'వకీల్ సాబ్', '35 కథ కాదు' వంటి చిత్రాలతో సుపరిచితురాలైన స్టార్ హీరోయిన్ నివేదా థామస్సోషల్ మీడియాలో పెట్టిన ఒక ఆసక్తికరమైన పోస్ట్ ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారింది. ఒక కొత్త సినిమా షూటింగ్ మొదటి రోజు సెట్సోలోకి అడుగుపెడుతున్న వేళ తన మనసులోని భావాలను పంచుకుంటూ ఆమె ఈ ఎమోషనల్ నోట్‌ను రాసుకొచ్చింది.భాషలు నేర్చుకోండి"అంతా సిద్ధమైంది! ఒక కొత్త ప్రపంచంలోకి అడుగుపెట్టడానికి నేను సిద్ధమవుతున్నా. ఇది నాకు అలవాటైన ప్రపంచమే అయినప్పటికీ.. ఎంతో అవసరమైనది, తనదైన శైలిలో వైవిధ్యమైనది. ఒక కొత్త సినిమా సెట్లో మొదటి రోజు అడుగుపెట్టే ముందు నాలో ఒక రకమైన భయం, ఆందోళన కలుగుతోంది. అయితే అది కంగారు పెట్టే ఆందోళన కాదు.. కొత్త ప్రయాణాన్ని ప్రారంభించబోతున్నాననే ఉత్సాహం" అని పేర్కొంది నివేదా.సినిమా సెట్ గురించి చెబుతూ.. 'ఎలాంటి మొహమాటం లేకుండా నేను తప్పులు చేయడానికి, వైఫల్యాలను చవిచూడటానికి, అన్ని విషయాలు సరిగ్గా సరిపోయేంతవరకు మళ్లీమళ్లీ నేర్చుకోవడానికి ఇదొక్కటే సరైన వేదిక. మనం పొరపాట్లు చేస్తూ, తడబడుతూ ముందుకు సాగుతున్నప్పుడు వందలాది మంది మనల్ని నిశితంగా గమనిస్తూ ఉంటారు. అయినప్పటికీ ఇతరులు ఏమనుకుంటున్నారనే ఆలోచనల జోలికి వెళ్లకుండా,ఆగిన చోటు నుంచే తిరిగి ప్రయాణాన్ని ఎలా ప్రారంభించాలో సినిమా రంగాన్ని చూసే నేర్చుకోవాలి. సినిమా అనే అద్భుతమైన కళ నుంచి నేర్చుకోవాల్సింది ఇంకా ఎంతో ఉంది' అంటూ నివేదా థామస్ రాసుకొచ్చింది. చివరగా '35 చిన్న కథ కాదు' చిత్రంలో తన నటనకు గానూ అవార్డు దక్కించుకున్న నివేదా థామస్, కొద్దిరోజులు విరామం తర్వాత ఇప్పుడు సరికొత్త ఫ్యామిలీ డ్రామా 'శ్రీమతి'తో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతోంది.విశ్వక్ ఖండేరావ్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం ప్రైమ్ షో ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌లో రూపొందుతోంది. ఇప్పటికే ఈ మూవీ ఫస్ట్‌లుక్ పోస్టర్ విడుదలై సినీ ప్రియులను ఆకట్టుకోగా, త్వరలోనే షూటింగ్ ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలోనే షూటింగ్ ప్రారంభం కానుందనే విషయాన్ని నివేదా థామస్.. తాజాగా ఇలా సోషల్ మీడియా వేదికగా ఎమోషనల్ పోస్ట్ ద్వారా తెలియజేసింది.
ఈ పోస్టును చూసిన అభిమానులు, నెటిజన్లు ఆమెకు ఆల్ ది బెస్ట్ చెబుతూ కామెంట్లు పెడుతున్నారు.

PRINTED AND PUBLISHED BY PANUTULA PRIYANKA, ON BEHALF OF PANUTULA PRIYANKA, PRINTED AT M/S.PARAHUSHAR PRINTING PUBLICATION, 1-4-36, SRINAGAR COLONY, MAHABUBABAD, WARANGAL TELANGANA -506101.AND PUBLISHED AT #H.NO.12-155, RAVINDER REDDY COMPLEX, NEAR HANUMANTEMPLE, IDA BOLLARAM MUNICIPALITY, JINNARAM MANDAL, SANGAREDDY DIST - 502325, TELANGANA STATE. EDITOR: PANUTULA PRIYANKA. RNI NO: TGTEL/25/A1872, Email: mathrubhoomiceo@gmail.com, Phone: 9182698313.